గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి: 13 సంచిక: 310 :: హైదరాబాద్ 12-12-1960 సోమవారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

ఐక్య కృషిద్వారానే దేశాభివృద్ధి సాధ్యం

రోహ, డిసెం 11. రోహ-అస్తం మునిసిపల్ కౌన్సిల్, కొలాబా జిల్లా స్థానిక బోర్డు సమష్టిగా సమర్పించిన సన్మాన పత్రానికి జవాబిస్తూ రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ ఐక్య కృషిద్వారా కష్టించి పాధించుకొన్న స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఐక్య కృషిద్వారానే ప్రజల్ని ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించగలమన్నారు. మహారాష్ట్రలోని కొంకణ ప్రాంతంలో రెండురోజుల పర్యటనను ముగించుకొని రాష్ట్రపతి విమానంలో బయలుదేరి పూనా చేరుకొన్నారు. మహారాష్ట్ర గవర్నర్ శ్రీ ప్రకాశ ఆయనవెంట ఉన్నారు. సుమారు 2000 మంది ఆదివాసులు ఆయన దర్శనానికి వచ్చారు.

మేయర్ ఎన్నికలో కాంగ్రెసులో కలహాలు

న్యూఢిల్లీ, డిసెం 11. మేయర్ కాంగ్రెసు ఎన్నికల కమిటీ సభ్యుల జాబితాను ఖరారు చేయడానికి నియమించబడిన 9 మంది సభ్యులుగల కమిటీ ప్రయత్నాలు నేడు విఫలమైనవి. మంత్రివర్గ, మరియు భిన్నవాదుల మధ్య సమైక్య సాధనకై ఉభయ వర్గాలతో కేంద్ర మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా యీ కమిటీని వేశారు. కమిటీ జనవరి 19 న తిరిగి యిక్కడ చర్చలు ప్రారంభిస్తుంది. 12 గురు సభ్యులుండే ఎన్నికల కమిటీలో ఎక్స్ ఆఫీషియోలతోసహా 8 మంది విషయమై ఒప్పందం కుదిరింది. కాని మిగిలిన నలుగురి విషయంలోనే అంగీకారం కుదరడంలేదు. కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ బి. రాజగోపాలన్ కూడా నేటి చర్చలలో పాల్గొన్నారు.

మూడోప్రణాళిక విషయమైకూడ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని శాసన మండలిలో మంత్రి శ్రీ పిడతల

పరిశ్రమల అభివృద్ధి విషయమై రాష్ట్రానికి తగు వాటా లభించలేదని వివరణ

హైదరాబాద్, డిసెంబరు 11

రాష్ట్ర తృతీయ పంచవర్ష ప్రణాళిక పరిమితి నిర్ణయం విషయమై ప్లానింగ్ కమిషన్ లేక భారత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేయలేదనడం నిజంకాదని ప్లానింగ్‌మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నేడు శాసనమండలిలో అన్నారు.

శాసనమండలి నేడు కాలనిర్ణయము లేకుండా వాయిదా వేయబడింది. మండలిలో తృతీయ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాపై జరిగిన రెండు రోజుల చర్చకు మంత్రి జవాబిస్తూ కేంద్ర రంగంలోనూ, ప్రయివేటు రంగంలోనూ ప్రథమ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలలో పరిశ్రమల విషయమై రాష్ట్రం తగు వాటాను పొందలేదని అన్నారు.

మనంతట మనం రాష్ట్రాన్ని పారిశ్రామికం చేసేటంతటి సంపదను కలిగిలేము గనుక ప్రస్తుత పరిస్థితిలో కేంద్రం మనకు సహాయానికి వచ్చి కేంద్ర పరిశ్రమల్ని కొన్నింటిని యీ రాష్ట్రంలో నెలకొల్పాలని కేంద్రమును కోరుతున్నామని ఆయన అన్నారు. తృతీయ ప్రణాళికా కాలములో కేంద్రం అలా సహాయము చేస్తుందనే ఆశాభావం తనకున్నదన్నారు.

భారీ పరిశ్రమలకొకటి, లఘు పరిశ్రమలకు మరొకటి-మొత్తము నెరెండు అభివృద్ధి కార్పొరేషన్లనలకొల్పాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని ఆయన పునరుద్ఘాటించారు. వివిధ పరిశ్రమల్ని నెలకొల్పడానికి రాష్ట్రములో గల ముడి సరుకులు, యితర సాధన సంపత్తి విషయమై దర్యాప్తు జరుగుతుంది. రాష్ట్రంలో ప్రయివేటు పరిశ్రమల్ని ప్రోత్సహించడానికి ఆ సమాచారం తోడ్పడుతుంది.

ప్రణాళిక పథకాల్ని అవసరమైతే తరువాత మార్చుకోవచ్చునని మంత్రి అన్నారు. లఘు పరిశ్రమల అభివృద్ధి ద్వారా పంజాబ్‌లో వలె ఎక్కువ ప్రయోజనాన్ని సాధించాలన్నారు. సాంకేతిక విద్యా శిక్షణ సౌకర్యాల్ని పెంపొందించాలనీ, ఉపాధ్యాయుని స్థాయిని పెంచాలనీ ప్రభుత్వం సంకల్పించినదనీ, పరిమితమైన ఆర్థిక సంపత్తి దృష్ట్యా క్రమేణా యివి జరుగుతాయనీ అన్నారు.

మొత్తం 22 మంది సభ్యులు చర్చలో పాల్గొన్నారు. కొందరు ఉద్యోగావకాశాల్ని పెంపొందించే నిమిత్తం లఘు పరిశ్రమల్ని విస్తృత పరచాలన్నారు. డా॥ ఎ. ఎల్. నారాయణి, వెంపటి పురుషోత్తం, కొణలా వెంకయ్య, త్రిపురాన రామచంద్రన్, గడియారం వేంకట శేషశాస్త్రి గారలు ప్రసంగిస్తూ పరిపాలనా యంత్రాంగాన్ని సంస్కరించాలనీ, అవినీతిని నిర్మూలించాలనీ, నీటి పారుదల సౌకర్యాల్ని పెంపొందించాలనీ కోరారు.

శ్రీ జి. సుబ్బరాజు, శ్రీమతి భారతీదేవి రంగా, శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ, శ్రీ ఎద్దుల ఈశ్వర రెడ్డి, శ్రీ పైడా వెంకట నారాయణ, శ్రీ దేశిరాజు సత్యసుబ్రహ్మణ్యం ప్రభృతులు కూడా ప్రసంగించారు.

మూడుబిల్లులకు శాసన మండలి ఆమోదం

శాసనమండలి నేడు కాందిశీకుల సవరణబిల్లు 1960, ప్రయివేట్ అడవుల బిల్లు 1960 హైదరాబాద్ నగర కార్పొరేషన్ (రద్దు) బిల్లు 1960, లను ఆమోదించినది. ఇవన్నీ శాసనసభచే ఆమోదింపబడినవే. శ్రీ అరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి ప్రభృతులు చర్చలో పాల్గొన్నారు.

వాయిదా తీర్మానానికి అనుమతి నిరాకరణ

మహబూబాబాద్‌లోని కాందిశీకుల పరిస్థితిని చర్చించాలంటూ శ్రీ వి. పి. రాఘవాచారి (స్వ) తెచ్చిన వాయిదా తీర్మానానికి చైర్మన్ శ్రీ మాడపాటి హనుమంతరావు అనుమతిని నిరాకరించారు.

అక్కడి బహుళార్థక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆత్మహత్యా ప్రయత్నం చేయడాన్ని శ్రీ రాఘవాచారి ప్రస్తావించి ఫలితంగా ఉపాధ్యాయులలో ఆందోళన ఎక్కువైనదన్నారు.

మహబూబాబాద్‌లో ఎట్టి పరిస్థితి నైనా ఎదుర్కొడానికి తగుఏర్పాట్లు చేయబడినవని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య చెప్పారు.

న్యూఢిల్లీ, డిసెంబర్ 11

హిందీభాష నిర్బంధంగాగాని లేదా ఐచ్ఛికంగా గాని బోధింప బడుతున్న హిందీయేతర రాష్ట్రాలలోని పాఠశాలల గ్రంథాలయాలకు అనువైన హిందీ పుస్తకాల్ని ఉచితంగా సప్లయి చేయడానికి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఒక పథకాన్ని తయారు చేసింది.

సాధ్యమైనంత తక్కువధరలోఉండి పిల్లలకు సులభరీతిగా ఉండేట్లువిజ్ఞాన వినోదాత్మకంగా ఉండగల హిందీపుస్తకాల్ని యీ పథకం నిమిత్తం కేంద్ర విద్యాశాఖ కొనదలుస్తున్నది.

ఇటీవల సికింద్రాబాద్‌లోని కె. యి. ఎం. ఆసుపత్రి విస్తరణ భాగానికి ప్రారంభోత్సవం జరిగినప్పుడు కూచిపూడి నృత్యం ప్రదర్శించిన శ్రీ భాగవతుల రామకోటయ్య శిష్యురాండ్రను ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, వైద్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు ప్రశంసించారు.

ఆల్విన్ మెటల్ వర్క్స్ పట్ల పక్షపాతం

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నివేదికలో విమర్శ

హైదరాబాదు, డిసెం 10

ప్రభుత్వ శాఖల్లో తప్పుడు లెక్కలు, డబ్బు స్వాహాచేయడం మున్నగునవి సరైన పర్యవేక్షణ, పై అధికారుల తనఖీలు లేనందువల్లనే జరుగుతున్నట్లు పబ్లిక్ అకౌంట్స్ కమిటీ తన 7 వ నివేదికలో తెలిపింది.

ప్రభుత్వానికి ఏమైనా నష్టాలు వాటిల్లితే వాటి విచారణలోను, బాధ్యత ఎవరిదో తేల్చడంలోను, దోషుల్ని శిక్షించడంలోను కూడా చాలా ఆలస్యాలు జరుగుతున్నట్లు కమిటీ నివేదికలో ఉంది.

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ అధ్యక్షుడు శ్రీ రావి నారాయణరెడ్డి యీనివేదికను నిన్న శాసన సభలో ప్రవేశపెట్టారు, కమిటీ సమావేశాలన్నింటికి రాష్ట్ర అకౌంటెంట్ జనరల్ శ్రీ ఆర్. ఎన్. ఛటర్జీ హాజరయ్యారు.

ఆల్విన్ మెటల్ వర్క్స్ వారు బస్సు బాడీల్ని ఆర్. టి. సి. కి అందజేయడంలో ఆలస్యమైనందున నష్టం ఏర్పడిందనీ ఆర్. టి. సి. తో ప్రభుత్వానికిగలబప్పందంద్వారా రు.96190 లు వసూలుచేయబడి మళ్ళీ ఆల్విన్ మెటల్ వర్క్స్‌కు ఇచ్చివేయ బడ్డాయనీ నివేదికలో ఉంది. ప్రభుత్వానికి మొత్తం 48వేలు నష్టం ఏర్పడినందున ఎందువల్ల ఏర్పడినదీ తెలుసుకోడానికి కమిటీ హోంశాఖ కార్యదర్శిని ఆర్. టి.సి. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును విచారించారు. ప్రభుత్వానికి నష్టం వస్తున్నప్పటికీకూడా ఆల్విన్ మెటల్ వర్క్స్‌పట్ల అలా పక్షపాతంచూపడం తగదని కమిటీ తన నివేదికలో హెచ్చరించింది.

స్ట్రాబోర్డు సప్లయిచేసిన ఒకసంస్థకు యివ్వాల్సినదానికన్న ఎక్కువ ప్రభుత్వం ఇచ్చినందున కమిటీ విమర్శించింది. మరికొన్ని ఇతరలోట్లుకూడా నివేదికలో పేర్కొనబడ్డాయి.

సివిల్ సప్లయిశాఖ వారు రు.77684789 లు అధికంగా ఖర్చు చేశారు. ఈ విషయంలో పూర్తి వివరాలు పరిశీలించి నివేదించాల్సిందిగా అకౌంట్సు సిబ్బందికి ఆదేశ మివ్వబడింది.

మరో విశేష మేమంటే పోలీసు రహస్య సర్వీసువారు ఖర్చు పెట్టింది కేవలం రు.250. ఆ విషయం కూడా నివేదికలో పేర్కొనబడింది.

ముఖ్య మంత్రికి స్పీకర్ ఆదేశం

ప్రజాపేమంద్వ్యాప్తి పబ్లిక్ అకౌంట్స్ కమిటీకి స్వాధీనపరచ నిరాకరించిన కొన్ని గీతాల్ని తన పరిశీలనకు పంపాల్సిందిగా ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యను యీవేళ స్పీకర్ శ్రీకాళేశ్వరరావు కోరారు. ఇటువంటి సందర్భాల్లోనే లోక సభ స్పీకర్, మైసూరు అసెంబ్లీ స్పీకరు ఆ కాగితాన్ని తాము తెప్పించుకొని పరిశీలించి ఉన్నారు. ముఖ్య మంత్రి స్పీకర్ ఆదేశాన్ని అంగీకరించారు.

రాజాజీపై కేసు రద్దు

ప్రివిలేజికమిటీ సిఫార్సుకు రాష్ట్ర శాసనసభ ఆమోదం

హైదరాబాద్, డిసెం 10

రాజాజీపై సభాహక్కులను భంగపరచినట్లు నలుగురు శాసన సభ్యులు గత సమావేశంలో ప్రవేశపెట్టినసభా హక్కుల తీర్మానముపై ప్రివిలేజెస్ కమిటీ కావించిన సిఫార్సును ఈవేళ రాష్ట్ర శాసనసభ ఆమోదించింది.

కమిటీ సిఫార్సు ప్రకారం రాజాజీపై కేసు రద్దుపరచబడింది.

రాజాజీ తాను కాంగ్రెసు శాసన సభ్యులపై విమర్శలు చేయలేదని అన్నట్లు స్పీకర్ తెలిపారు.

బుడమేరు మళ్లింపు పథకానికై జరిగిన ఖర్చు

శాసనమండలిలో ఇరిగేషన్ మంత్రి వివరణ

హైదరాబాద్, డిసెం 11

ఇంతవరకు నియమింపబడిన 8గురు జాయింట్ కలెక్టర్లు మహబూబ్‌నగర్, కర్నూల్, నెల్లూరు. గుంటూరు. తూర్పుగోదావరి' పశ్చిమగోదావరి, విశాఖపట్టణం, హైదరాబాదు జిల్లాలలో పనిచేయుచున్నారని నిన్నటి సభ ప్రశ్నాకాలములో శ్రీ శ్రీరామమూర్తి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ విద్య, రవాణామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు తెలియజేశారు. ఈ పదవులు ఐ. ఏ. ఎస్. కేడర్‌కు అనుబంధాలుగా ప్రకటింపబడినవని, ఐ. ఏ. ఎస్. అధికారులు లేక ఐ.ఏ.ఎస్. స్థాయికై ప్రమోషన్ లిస్టులో నున్న అధికారులు మాత్రమే నియమింపబడినారని వారు చెప్పారు.

ప్రస్తుతము రాష్ట్రములో 950-950 స్కేలునందు 16 గురు సబ్ - కలెక్టర్లు పనిచేయుచున్నారట.

ఏలూరు తాలూకా కార్యాలయములో రు. 7600, తాలూకా టి. ఏ. ఎస్టాబ్లిష్‌మెంట్‌లో రు. 130.80 ఒక గుమస్తా గల్లంతు చేశాడని, గల్లంతు చేసిన డబ్బు తిరుగరాబట్టబడిందని, ఆ విషయము విచారణలో యుందని శ్రీరామమూర్తి అడిగిన మరో ప్రశ్నకు జవాబిస్తూ మంత్రి శ్రీ మందుముల తెలిపారు.

బుడమేరు డైవర్షన్ పథకానికి రు. 58,07,956 రైతులకు నష్టపరిహారముగా రు. 4,79,459 ఇంతవరకు ఖర్చు చేయబడినట్లుమంత్రి శ్రీ అల్లూరి అదే సభ్యుడడిగిన మరో ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

శ్రీరామమూర్తి అడిగిన యింకో ప్రశ్నకు జవాబిస్తూ ఏ. వి. ఎస్. కళాశాల పాలకవర్గము సాయంకాల తరగతులకై అనుమతికోరిందని, గుంటూరు హిందూ కళాశాల పాలకవర్గమునుండి సాయంకాల తరగతులకై ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు యింతవరకు అభ్యర్థన పత్రములేదని శ్రీ పట్టాభిరామారావు తెలిపారు.

30-9-58నాడు ఉన్న హిందూమత ధర్మాదాయ నిధి అసులు మద్రాస్, ఆంధ్ర రాష్ట్రాలకు ప్రత్యేకించవలసి యుందని, యీ విషయములో మద్రాసు ప్రభుత్వముతో సంప్రదింపులు జరుగుచున్నవని, విషయ పరిష్కారము శీఘ్ర కాలములో జరగవచ్చని మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ చెప్పారు.

ప్రభుత్వము వశపరచుకున్న పాఠశాలలందలి ఉపాధ్యాయుల వెయిటేజ్ వశపరచుకున్న తేదీ నుండి లెక్కించబడునని శ్రీరామకృష్ణయ్యకు విద్యామంత్రి చెప్పారు. ఇతర ఉద్యోగుల విషయములోగూడ ప్రభుత్వేతర సేవలను వెయిటేజ్‌లో లెక్క చేయబడలేదని, అయినా వారికి యితర ప్రభుత్వోద్యోగులకువలె భవిష్యత్తులో మంచి సౌకర్యాలుంటాయని వారన్నారు.

సెకండరీ పాఠశాలలలో పనిచేయు వాణిజ్య అధ్యాపకులకు వేతన సంఘ నివేదిక మొదటి భాగము క్రింద 1-11-58 నుండి, రెండవ భాగము క్రింద 1-10-59 నుండి రివైజ్డ్ స్కేళ్ళు వర్తిస్తాయని, ఆ విషయంలో యింతవరకే ప్రకటన చేయబడిందని మరోప్రశ్నకు జవాబుగా విద్యా మంత్రి చెప్పారు.

జాతి, మత భేదాలు పాటించక కేవలము బీద, మెరిట్‌గల విద్యార్థులకు సహాయ మంద జేయు నిమిత్తం ప్రస్తుత బడ్జెట్‌లో రు. 5లక్షలు ప్రత్యేకింపబడినవని శ్రీ శ్రీరామమూర్తికి విద్యామంత్రి చెప్పారు.

క్రమేణా అన్ని జిల్లాలలో అధికార భాషగా తెలుగు

ప్రవేశపెట్టబడుతుందని శాసన మండలి ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాదు, డిసెం 11

అన్ని జిల్లాలలోనూ తెలుగు అధికార భాషగా ఉపయోగించబడుతుందనీ, అది క్రమేణా ప్రవేశపెట్టబడుతుందనీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నేడు శాసన మండలిలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు. ఉర్దూ విషయమై ప్రభుత్వ విధానంలో మార్పు లేదన్నారు.

"ఒక హంతకుని రక్షించడానికొక హైదరాబాద్ మంత్రి న్యాయాన్ని కూనీ చేశాడు" అని 1960 స్వాతంత్ర్య దినోత్సవ సంచికలో "బ్లిట్జ్" పత్రిక వేసిన వార్త ప్రభుత్వ దృష్టికి వచ్చిందనీ, అయితే అది నిరాధారమైనదిగనుక ప్రభుత్వం దర్యాప్తు జరపకనే విస్మరించినదనీ అన్నారు.

పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ త్వరలో రిజిస్టర్ అవుతుందని ముఖ్యమంత్రి మరో ప్రశ్నకు జవాబిస్తూ అన్నారు.

ఆ కార్పొరేషన్ డైరెక్టర్ల బోర్డు సభ్యుల పేర్లను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ముఖ్యమంత్రి అన్నారు.

పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఒక ప్రశ్నకు జవాబిస్తూ తృతీయ పంచవర్ష ప్రణాళికలో తుంగభద్ర ఎగువ కాల్వ పథకానికి రు. 8 కోట్ల 12 లక్షల్ని కేటాయించాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నదన్నారు. తృతీయ ప్రణాళికా కాలంలోనే ప్రాజక్టును పూర్తి చేయాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నట్లు కూడ మంత్రి చెప్పారు.

భద్రాచలం రామాలయానికి 1-7-1960 లోగా రు. 10,27,567 నేకరించబడినట్లు హోం మంత్రి శ్రీ మందుముల నర్సింగరావు ఒక ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు. దేవాదాయశాఖ మంత్రి అధ్యక్షతలో ఏర్పడిన కమిటీ విరాళాల్ని సేకరిస్తున్నదనీ, దేవాలయ పునరుద్ధరణకు అది వినియోగించబడుతుందనీ మంత్రి అన్నారు.

గృహ నిర్మాణ కార్యక్రమాల నిర్వహణ

డిసెంబర్ 28 నుండి

గృహావసతి మంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, డిసెం 11

తృతీయ ప్రణాళికా కాలంలో గృహ నిర్మాణ కార్యక్రమాల్ని సత్వర పరిచే పద్ధతుల్ని పరిశీలించే నిమిత్తం రాష్ట్రాల గృహావసతి మంత్రుల మూడు రోజుల సమావేశం డిసెంబర్ 28 న ఉదయపూర్‌లో ప్రారంభమౌతుంది. ఆ మంత్రుల సలహాదార్లు, కేంద్ర గృహావసతి శాఖ ఉద్యోగులు కొందరు ఆహ్వానించబడినారు.

మురికివాడల నిర్మూలన కార్యక్రమం గురించి కూడ వారు చర్చిస్తారు.

ఐక్యరాజ్యసమితి పునర్నిర్మాణం

సుకర్నో, అయూబ్ లసంయుక్త ప్రకటన

జకార్తా, డిసెం 11

ఐక్యరాజ్యసమితి పునర్నిర్మాణాన్ని, నిరాయుధీకరణ సమస్య పరిష్కారాన్ని, వలసదేశవిధాననిర్మూలనాన్ని యీవేళ ఇండోనీషియా అధ్యక్షుడు సుకర్నో, పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌లు తమ సంయుక్తప్రకటనలో పేర్కొన్నారు.

అయూబ్‌ఖాన్ ఇండోనీషియా పర్యటన ముగింపు సందర్భంగా యీ సంయుక్త ప్రకటన వెల్వడింది.

ప్రపంచ సమస్యల పరిష్కారానికి సరైన సంస్థ ఐక్యరాజ్యసమితి మాత్రమేననినిరాయుధీకరణనుసమితి పరిష్కరించాలనీ అందుకు అనువుగా మారిన ప్రపంచపరిస్థితులకు అనుగుణముగా సమితి పునర్నిర్మింపబడాలనీ ఉభయఅధ్యక్షులూ కోరారు. ప్రపంచ శాంతి సుస్థిరత్వాలదృష్ట్యావలసరాజ్యనిర్మూలనం జరుగాలని కూడా అయూబ్, సుకర్నోలు కోరారు.

ప్రణాళికా దశాబ్ది ఉత్సవాలు

రాష్ట్రాల రాజధానుల్లో జనవరిలో ఏర్పాటు

న్యూఢిల్లీ, డిసెం 11

భారతదేశంలో ప్రణాళికా దశాబ్ది ఉత్సవాలను నిర్వహించడానికి కేంద్ర సమాచార ప్రసారశాఖ తలపెట్టింది. ఈఉత్సవాలు జనవరి14నుండి 22 వరకు జరుగుతాయి.

ఈ ప్రణాళికా దశాబ్ద్యుత్సవాల సందర్భంగా యిన్నాళ్ళ ప్రణాళికా విజయాలను గురించి మూడో ప్రణాళికాంశాలనుగూర్చి కూడా తగుప్రచారం జరుపబడుతుంది. ఇప్పటివరకూ రాష్ట్రప్రభుత్వాలే ప్రణాళికా సప్తాహాలు జరుపుతున్నాయి, అఖిలభారత ప్రాతిపదికపై ప్రణాళికా సప్తాహము జరుపడానికి కేంద్రం తలపెట్టడము ఇదే ప్రథమం. ఈ ప్రణాళికా దశాబ్ద్యుత్సవాలు రాష్ట్రాల రాజధానులలో జరుపబడుతాయి. ఇందుకై ప్రణాళికా ప్రచారంతో సంబంధము ఉన్న అన్ని విభాగాల నుండి కేంద్రం పథకాల ప్రతిపాదనలను కోరింది.

ప్రకటనలు, దృశ్య ప్రచారశాఖ డైరెక్టొరేట్‌వారు చండీగఢ్ (పంజాబ్), బెరెల్లీ (యు. పి.), కలకత్తా (ప. బెంగాల్), గౌహతి (అస్సాం), భావనగర్ (గుజరాత్), హైదరాబాద్ (ఆంధ్రప్రదేశ్), మద్రాసు (మద్రాసు) ల్లో ఏడు ప్రణాళికా ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించదలిచారు. కలకత్తాలో జాతీయ వ్యవసాయపు ప్రదర్శన సందర్భంగాను, భావనగర్‌లో కాంగ్రెసు మహాసభల సమయంలోను, హైదరాబాద్, మద్రాసుల్లో అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనల కాలంలోను యీ ప్రణాళికా ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించబడగలవని తెలుస్తున్నది. సంగీత నాటక విభాగమువారు నాటకాలు, బుర్రకథలు మొదలైనవి నిర్వహిస్తారు. ఫీల్డు పబ్లిసిటీవారు మూడో ప్రణాళికపై గోష్ఠులను జరిపిస్తారు.

పేజీలనుబట్టి పత్రికల ధరల నిర్ణయం

ప్రభుత్వ ఉత్తర్వు అమలు జరగకుండా వాయిదా

న్యూఢిల్లీ, డిసెం 11

వార్తా పత్రికలకు పేజీలనుబట్టి ధరల్ని నిర్ణయించే ప్రభుత్వ ఉత్తర్వుపై పూనాలోని సాకాల్ పత్రికల రిట్ పిటిషన్‌ను అంగీకరించి సుప్రీం కోర్టు స్టే యిచ్చిన దృష్ట్యా కొందరు ఆ స్టే అన్ని పత్రికలకూ వర్తిస్తుందనే భావంలో ఉండవచ్చునని అనుకొని-యీ పరిస్థితిలో పేజీలనుబట్టి పత్రికల ధరను నిర్ణయించే షెడ్యూలు అమలు వాయిదా వేయబడినట్లు కేంద్ర ప్రభుత్వ సమాచారశాఖ ప్రకటించినది.

డిసెంబర్ 12 నుండే యీఉత్తరువు అమలులోనికి రావలసి ఉండెను. ఇప్పుడిక ప్రభుత్వం తిరిగి ప్రకటించిన తేదీనుండే ఆ ఉత్తర్వు అమలులోనికి వస్తుంది.

నేతాజీ సుభాస్ చంద్రబోసు కుమార్తె రాక

నెహ్రూను కలుసుకొంటుందట

కలకత్తా, డిసెం 11

నేతాజీ సుభాస్ చంద్రబోస్ కుమార్తె అయిన 18 ఏండ్ల కుమారి అనితాబోస్ వియన్నానుండి రోమ్‌మీదుగా విమానంలో నేడిక్కడికి వచ్చింది.

బోస్ కుటుంబీకులు తదితరులు ఆమెకు ఘనమైన స్వాగతమిచ్చారు. ఆమె భారతదేశానికి రావడం యిదే ప్రథమం.

ఆమె భారతదేశంలో ఉండే పదిరోజులలో ప్రధాని నెహ్రూను న్యూఢిల్లీలో కలుసుకొని కటక్, శాంతినికేతన్ కొహిమా, దిమాపూర్ మున్నగుచోట్ల పర్యటిస్తుంది.

'బెరుబారి మార్పిడితో రాజ్యాంగ సవరణను బలపరచవద్దు'

ఎం. పి లకు అఖిలభారత సదస్సు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెం 11

నెహ్రూ-నూన్ ఒప్పందంద్వారా బెరుబారి ప్రాంతాన్ని పాకిస్తాన్‌కు ధారాదత్తం చేసేందుకు అనువుగా రాజ్యాంగాన్ని సవరించేప్రయత్నంలో తోడ్పడవలదని ఎం. పి. లకు నిన్న జరిగిన ఒక సమావేశంలో విజ్ఞప్తి కావించబడింది.

నిన్న అఖిలభారత బెరుబారి మార్పిడి నిరోధక సదస్సు యిక్కడ జరిగినప్పుడు పశ్చిమబెంగాల్ రాష్ట్ర దృక్పథాన్ని బలపరుస్తూ తీర్మానం ఆమోదించబడింది. బెరుబారిలో నివసిస్తున్న వారిలో చాలా మంది తూర్పు బెంగాల్ కాందిశీకులే ననీ వారిని కేవలం పాకిస్తాన్ దయాదాక్షిణ్యాలకు వదలడం దురదృష్టకర విషయమనీ యీ తీర్మానంలో ఉంది.

బెంగుళూరులో బాష్పవాయు ప్రయోగం

ఒక బాలుని మృతి: పోలీసులు అరెస్టుచేసిన వ్యక్తి మరణించగా కలతలు

బెంగుళూరు, డిసెం 11

రాళ్లు, యిటిక ముక్కలు రువ్విన జనసమూహంపై నేటి రాత్రి నగరమధ్యలో పోలీసులు బాష్పవాయు ప్రయోగం చేశారు. పదేండ్ల బాలుడొకడు గ్యాస్ షెల్ మెడపై తగిలి చనిపోయాడు.

నేటి సాయింత్రం ఒక బూదగృహముపై చాడీచేసి అరెస్టు చేసినవారిలో ఒకరిని పోలీసులు కొట్టి చంపారని పుట్టిన వదంతుల ఫలితంగా ఈయిబ్బందులు ఏర్పడినవి.

అరెస్టయినవారిలో ఒకడు తలతిరుగుతున్నదంటే వెంటనే ఆసుపత్రికి తీసుకొనివెళ్ళే ఏర్పాటు చేశారట. కాని అతడు దారిలోనే చనిపోయాడు.

ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు

27 వర్గాల వారికి వేతనాలను హెచ్చించే క్రొత్త స్కేల్సుపై శాసన మండలిలో ప్రకటన

హైదరాబాద్, డిసెం 11

వేతనాల సంఘం పట్టించుకొనని ప్రభుత్వ పాఠశాలల అసిస్టెంట్లు కొత్త వేతనాల స్కేల్సును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించినది. ఈ సందర్భంలో ఉత్తర్వులు ఒకటి రెండు రోజులలో జారీ అవుతాయి.

ఆర్థికమంత్రి శ్రీ కాసుబ్రహ్మానంద రెడ్డి నేడు శాసనమండలిలో 72 వ నియమం క్రింద శ్రీయుతులు పి. శ్రీరామమూర్తి, సింగరాజు రామకృష్ణయ్య, డి. వి. సుబ్బశాస్త్రి నోటీసుయిచ్చిన ప్రతిపాదనకు జవాబిస్తూ సభలో కొత్తస్కేల్సు జారీ తాను ప్రకటించారు. 1958 నవంబర్ 1 నుండి యితర పాఠశాలోపాధ్యాయులతోబాటు యీ స్కేల్సు అమలులోనికి వస్తాయి.

ఈ విషయమై ప్రభుత్వ పాఠశాలలు, స్థానిక సంస్థల పాఠశాలలలో పనిచేసే ఉపాధ్యాయుల వేతనాలలోని వ్యత్యాసాన్ని తొలగించినందుకు శ్రీ శ్రీరామమూర్తి (స్వ) ప్రభుత్వాన్ని అభినందించారు.

అంతకుముందు మంత్రి వివరణాత్మకమైన ఒక ప్రకటనలో యీ నిర్ణయంవలన అనేకమంది ఉపాధ్యాయులకు ప్రయోజనం కల్గుతుందని మంత్రి అన్నారు. ఇంకా కొన్ని పదవుల విషయమై ప్రభుత్వ దృష్టికి రాకపోవచ్చు. ఎవరైనా తమ దృష్టికి తెస్తే పరిశీలిస్తామన్నారు.

ప్రభుత్వోద్యోగుల సర్వీసు పరిస్థితులకు సంబంధించిన సమస్య యింకా ప్రభుత్వ పరిశీలనలో ఉందనీ, ఒక నిర్ణయం గైకొనడానికి కొంతకాలం పడుతుందనీ ఆయనన్నారు.

కొత్త వేతనాల స్కేల్సు వలన వాణిజ్య, క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్లు, పండితులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకులు, డ్రాయింగ్ మాస్టర్లు, సంగీత ఉపాధ్యాయులు, వీవింగ్, టైలరింగ్ ఇన్‌స్ట్రక్టర్లు, ఫేలయిన గ్రాజ్యుయేట్లు-ట్రయినింగ్ కాని గ్రాజ్యుయేట్లు మున్నగు 27 వర్గాలవారికి ప్రయోజనం కలుగుతుంది' నెలకు రు. 10 నుండి 60 వరకూ వారికి అదనముగా లభించగలదు.

సమితి సమావేశాల వాయిదా, పునః ప్రారంభాల తేదీలు

రష్యా ప్రతిపాదనలకు సార్వభౌమసంఘంలో ఓటమి

న్యూయార్క్, డిసెం 11

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాన్ని డిసెంబరు 20 వరకు పొడిగించి తిరిగి మార్చి 7 నుండిసమావేశాలు ప్రారంభించడంద్వారా అజెండాను పూర్తిచేయాల్సిందిగా సార్వభౌమసంఘం సూచించింది.

డిసెంబరు 21 న సమావేశాలు వాయిదా వేయాలన్న రష్యా ప్రతిపాదన ఓడిపోయింది. రాజీ ప్రతిపాదనగా సిలోన్ డిసెంబరు 20 తేదీ సూచించగా అది ఆమోదింప బడ్డది.

పిమ్మట సమావేశాలు జనవరి 23న తిరిగి ప్రారంభం కావాలన్న రష్యా ప్రతిపాదన ఓటమికి గురియై మార్చి 7 వ తేదీని ప్రతిపాదించిన ఇటలీతీర్మానం నెగ్గింది.

ఈ నిర్ణయాన్ను జనరల్ అసెంబ్లీ పరిశీలించాల్సి ఉంది.

హిందూ దేవాదాయ ధర్మాదాయనిధులు

ఆంధ్ర,మద్రాసు రాష్ట్రాలమధ్య విభజన జరుగాల్సి ఉందట

హైదరాబాద్, డిసెం 10

హిందూ దేవాదాయ, ధర్మాదాయ నిధులు 1953 సెప్టెంబరు 30 నాటికి వున్నవాటిని ఆంధ్ర-మద్రాసు రాష్ట్రాలు యిప్పుడు విభజించుకోవాలనిమంత్రి శ్రీచంద్రమౌళి బదులుగా శ్రీ కొండా లక్ష్మణ్ నేడు శాసన మండలిలో తెలియజేశారు

వీటి విషయమై మద్రాసు ప్రభుత్వంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమాలోచనలు జరుపుతున్నదని అవి త్వరలోనే పరిష్కారం కాగలవనీ సభలో మంత్రి చెప్పారు.

.....

బ్రిటిష్‌విద్యార్థులకు టాగూర్ గ్రంథాలపై వ్యాసరచన పోటీ

లండన్, డిసెం 11

బ్రిటన్‌లోని సెకండరీ పాఠశాల విద్యార్థుల నిమిత్తం టాగూరు శతాబ్ద్యుత్సవ సంఘంవారు రవీంద్రనాథ టాగూరుగ్రంథాలను గురించినవ్యాసరచన పోటీని నిర్వహించదలిచారు.

పోటీలో నెగ్గిన వ్యాస కర్తలకు బహుమతి ఒకనెల రోజుల భారతదేశ ఉచిత పర్యటన. ఇందులో ఆరోఫారం విద్యార్థులుఆరుగురుఉంటారు. వారిలో ఇద్దరు బాలికలు.

ఈ పోటీ కేవలం బ్రిటన్ లోని విద్యార్థులకే పరిమితమైంది.

ఈస్థిరమైన తలనొప్పి

శాశ్వతమైన కోపశమనమునకయి వాడు మాత్రలవల్ల నిర్మూలము కాదు.

కావున మీరు

ఏ నేత్ర పరీక్షకుని సలహాపైనపొందుట అవసరము. నేత్ర పరీక్షకు. కంటిఅద్దముల ఎన్నికకు డాక్టర్ లుఖ్వాన్ నేత్ర పరీక్షాకుశలురు గారితో పగలు 8 గంటలనుండి. రాత్రి 9 గంటల వరకు సలహా పొందుడు.

జనతా ఆప్టిష్యన్

నిజాంపాహిరోడ్, ఫోన్: 5141

హైదరాబాదు.

స్త్రీలకై పర్దాఏర్పాటుకలదు. కండ్లజోడు కొనువారినుంచి ఫీజు తీసుకొనబడదు.

సెంట్రల్ రైల్వే

టెండర్ ప్రకటన

సెంట్రల్ రైల్వే మెట్టుగూడా డిపోవద్ద బోగీలు,వాగన్లు, లోకో, ఇతర ఇనుప సామగ్రి, బోరింగ్ టర్నింగులు. కాస్టుఐరన్ మున్నగు పాత ఇనుపవస్తువులు 2440 టన్నులను విడివిడిగాతీసి లోడింగ్ చేసేందుకు 3 ఎంపి /25/ ఎన్ ఎస్/ 60 నంబరు టెండరును స్టోర్స్ కంట్రోలర్ (వి.టి. బొంబాయి) ఆహ్వానిస్తున్నారు. టెండర్ ఫారములు అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్‌స్టోర్సు, సెంట్రల్ రైల్వే "జనరల్" మెట్టుగూడావారి కార్యాలయం నుండి ప్రతిఒక్కంటికి రు.2నగదులేదామని యార్డరుద్వారా చెల్లించి (తిరిగి ఇవ్వబడదు) పొందవచ్చును. ధరావతుపైకము రు.100. టెండరును తెరుచు తేదీ 28-12-1960 సాయంత్రం 3 గంటలు.

విన్నారా!

తీరిక సమయాల్లో ఇంటివద్ద కూర్చుని "డబ్బు" సంపాదించండి. లిటరేచరు ఉచితం. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

"గ్యారంటీ&కో"(Rg.No. 252) తణుకు, ప. గో. జిలా (ఆంధ్ర)

రాష్ట్రంలో పంటల పరిస్థితులు

చెరకు

1960 సెప్టెంబరు ఆఖరుకు చెరకు 1,52,200 ఎకరాల విస్తీర్ణములో వేసినట్టు అంచనా. నిరుటి విస్తీర్ణం 1,39,400 ఎకరాలు, గత ఐదేండ్ల సగటు విస్తీర్ణం 1,35,700 ఎకరాలు. ఈయేటి విస్తీర్ణం నిరుటిమీద 9 శాతం, పోయిన అయిదేండ్ల సగటు విస్తీర్ణం మీద 12 శాతం ఎక్కువ.

విశాఖపట్టణం, కర్నూలు, మహబూబునగరం, ఆదిలాబాదు జిల్లాలలో నిరుటి విస్తీర్ణంలోనే వేయగా,తూర్పు, పశ్చిమ గోదావరులు, కృష్ణా, గుంటూరు, కడప, చిత్తూరు, నిజామాబాదు, మెదకు జిల్లాలలో ఎక్కువగానూ, శ్రీకాకుళం, అనంతపురం, హైద్రాబాదు జిల్లాలలో తక్కువగానూ వేయటం జరిగింది. మిగతా జిల్లాలలో వేసేవిస్తీర్ణం నామమాత్రం.

శ్రీకాకుళం, విశాఖపట్నం, ఉభయగోదావరులు, చిత్తూరు, నిజామాబాదు, జిల్లాలలో ఇది ముఖ్యమైన పంట. రాష్ట్రంలో పండించే మొత్తం విస్తీర్ణములో 85 శాతం పై జిల్లాలదే.

మొత్తంమీద పైరుపరిస్థితి సంతృప్తికరంగా ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి. చిత్తూరు, అనంతపురం జిల్లాలలో మాత్రం అనావృష్టివలన, నీరు అందుబాటులో లేక కొంత దెబ్బతిన్నట్టు తెలుస్తోంది.

సజ్జ

సజ్జవేసిన విస్తీర్ణం 11,75,700 ఎకరాలని అంచనా. నిరుటి విస్తీర్ణము 13,70,900 ఎకరాలు. గత ఐదేండ్ల సగటు విస్తీర్ణం 13,21,000 ఎకరాలు. ఈ ఏటి విస్తీర్ణం నిరుటిమీద 14 శాతమూ, గతఅయిదేండ్ల సగటు విస్తీర్ణం మీద 11 శాతం తక్కువ.

హైద్రాబాదు, ఖమ్మం, కరీంనగరం, ఆదిలాబాదు జిల్లాలలో అదే విస్తీర్ణంలోనూ తతిమ్మా జిల్లాలలో తక్కువ విస్తీర్ణంలోనూ వేశారు.

మొత్తంమీద తరుణంలో వర్షాలు లేనందున పంట పరిస్థితి అసంతృప్తికరంగా ఉంది. కర్నూలు, చిత్తూరు, తూర్పుగోదావరి, గుంటూరు, కడప, మెదకు జిల్లాలలో కొన్నిచోట్ల వివరీతంగా దెబ్బతిన్నాయి. అందుచేత యీయేటి ఉత్పత్తి బాగా తగ్గవచ్చు.

ప్రత్తి

ప్రత్తివేసిన విస్తీర్ణం 5,36,500 ఎకరాలని అంచనా. నిరుటి విస్తీర్ణము 556800 ఎకరాలు. గత ఐదేండ్ల సగటు విస్తీర్ణం 5,62,100 ఎకరాలు. అంటే యీయేటి విస్తీర్ణం వరుసగా 4, 1 శాతం తక్కువన్నమాట.

హైద్రాబాదు, నిజామాబాదు, మెదకు, మహబూబునగరం జిల్లాలలో నిరుటిమీద ఎక్కువ విస్తీర్ణంలోనూ, శ్రీకాకుళం, కడప,నల్గొండ వరంగల్ జిల్లాలలో అదే విస్తీర్ణములోనూ మిగతా జిల్లాలలో తక్కువగానూ వేశారు. చిత్తూరు, ఖమ్మం జిల్లాలలో వేసినది నామమాత్రం. గుంటూరు, నెల్లూరు, కర్నూలు, అనంతపురం, ఆదిలాబాదు, కడపజిల్లాలలో ఇది ముఖ్యమయిన పంట. రాష్ట్రంలో పండేమొత్తం విస్తీర్ణములో 93 శాతం పై జిల్లాలదే.

కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలలో కొన్నిచోట్ల వర్షాలు సరిగా లేనందున విత్తనాలు చల్లటం ఆలస్యమయింది. వర్షాభావం వల్ల కడప, గుంటూరు, అనంతపురం, కృష్ణా, కర్నూలుజిల్లాలలో కొన్ని ప్రాంతాలందు పంట దెబ్బతిన్నట్టు తెలుస్తోంది. కడపజిల్లాలో కొన్నిచోట్ల తెగుళ్ళు కూడ వ్యాపించాయి.

రాగి

రాగివేసిన విస్తీర్ణం 4,47,500 ఎకరాలని అంచనా. నిరుటి విస్తీర్ణం 4,63,200 గత ఐదేండ్ల సగటు విస్తీర్ణం4,78,500 ఎకరాలు. అంటే యీయేడు వరుసగా 3, 6 శాతం తగ్గింది.

విశాఖపట్నం, పశ్చిమ గోదావరి, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, వరంగల్, కరీంనగరం, ఆదిలాబాదు జిల్లాలలో నిరుటి విస్తీర్ణంలోనూ, శ్రీకాకుళం, అనంతపురం, హైద్రాబాదు జిల్లాలలో ఎక్కువగానూ తతిమ్మా జిల్లాలలో తక్కువగానూ వేసినట్లు తెలుస్తోంది.

జూన్, జులై, ఆగస్టునెలలో తగిన వర్షాలు లేకపోవటం కారణంగా పంట పరిస్థితి అసంతృప్తికరంగాఉంది. కొన్ని ప్రాంతాలలో అలస్యముగా విత్తనాలు ఎదబెట్టటం, మరికొన్నిచోట్ల బాగా దెబ్బతినటం జరిగింది.

మొక్కజొన్న

మొక్కజొన్న క్రిందవున్న విస్తీర్ణం 3,50,360 ఎకరాలని అంచనా. నిరుటి విస్తీర్ణం 3,89,400ఎకరాలు. గత ఐదేండ్ల సగటు విస్తీర్ణం 4,03,700 ఎకరాలు. అంటే యీయేటిమీద నిరుడు 10 శాతం గత ఐదేండ్లకు సగటున 13శాతం ఎక్కువ వేశారన్నమాట.

విశాఖపట్నం, పశ్చిమ గోదావరి, కడప, చిత్తూరు జిల్లాలలో అదే విస్తీర్ణంలోనూ, కృష్ణా, గుంటూరు, అనంతపురం, నిజామాబాదు జిల్లాలలో ఎక్కువగానూ తతిమ్మా జిల్లాలలో తక్కువగానూ వేశారు. కర్నూలు, నెల్లూరు జిల్లాలలో వేసింది చాలా స్వల్పం.

వర్షాలు సమయానికి పడకపోవటం వల్ల పంట పరిస్థితి అసంతృప్తికరంగానే ఉన్నది. తూర్పు గోదావరి, మెదక్ జిల్లాలలో మరీ బాగా దెబ్బతిన్నట్లు తెలిసింది.

వరి

వరి వేసిన భూమి విస్తీర్ణం 16,29,500 ఎకరాలని అంచనా. నిరుటి విస్తీర్ణం 50,59,300 ఎకరాలు. గత ఐదేండ్ల సగటు విస్తీర్ణం 48,05,000 ఎకరాలు. యీయేటి విస్తీర్ణం నిరుటిమీద 8 శాతం, గత ఐదేండ్ల సగటుమీద 6 శాతంతక్కువ.

శ్రీకాకుళం, కడప, కృష్ణా, నిజామాబాదు జిల్లాలలో నిరుటికంటె ఎక్కువ విస్తీర్ణంలోనూ తతిమ్మా జిల్లాలలో తక్కువగానూ వేశారు. విస్తీర్ణంతగ్గటానికి ముఖ్యమైనకారణం వర్షాభావమే.

మొత్తంమీద కొన్నిచోట్ల ఆలస్యముగా నాట్లు వేయటంవల్లనైతేనేమి, మరికొన్నిచోట్ల నీరు అందక దెబ్బతింటంవల్లనైతేనేమి పంట పరిస్థితి ఆశాజనకంగా లేదు. కనుక ఉత్పత్తి కూడా అంతంతమాత్రంగానే ఉంటుంధని భావించబడుతోంది.

జొన్న

జొన్న క్రిందవున్న విస్తీర్ణం 23,17,200 ఎకరాలని అంచనా. నిరుటి విస్తీర్ణం 25,45,100 ఎకరాలు. గత ఐదేండ్ల సగటు విస్తీర్ణం 26,36,800 ఎకరాలు. అంటే యీయేటి విస్తీర్ణం వరుసగా 9 శాతము, 14 శాతము తక్కువని తేలుతున్నది.

నెల్లూరు, కర్నూలు, ప.గోదావరి జిల్లాలలో నిరుటి విస్తీర్ణ మంతలోనే వేయగా, చిత్తూరు జిల్లాలో మాత్రం ఎక్కువగానూ, తతిమ్మా జిల్లాలలో తక్కువగానూ వేశారని తెలుస్తోంది. ఈ పంట పరిస్థితి కూడ అసంతృప్తికరంగానే ఉన్నది. మెదక్, గుంటూరు, కర్నూలు, చిత్తూరు తూ. గోదావరి, నెల్లూరు, అనంతపురం జిల్లాల్లో వర్షాలు తరుణంలో లేనందువల్ల ఆలస్యముగా పైర్లువేయటం జరిగింది. అనావృష్టివల్ల పంట పెక్కుజిల్లాలలో దెబ్బతిన్నందువల్ల, ఉత్పత్తి తగ్గుతుందని ఎంచబడుతోంది.

పొగాకు

1960 అక్టోబరు చివరి వరకు తయారుచేసిన తృతీయ అంచనా నివేదిక ప్రకారం, కృష్ణా, గుంటూరు జిల్లాలలో పొగాకు నాటువేస్తూవున్నారు. వర్షాభావం మూలముగా తూర్పు గోదావరి జిల్లాలో కొన్నిచోట్ల నెల్లూరులోనూ నాట్లువేయడం ఆపుచేయబడింది. అననుకూల వాతావరణంవల్ల తూర్పు గోదావరిలో దీని విస్తీర్ణం తగ్గగా కృష్ణా, గుంటూరు జిల్లాలలో మాత్రం యథావిధిగా వున్నటు తెలుస్తూంది.

నువ్వు పంట

ఆంధ్రప్రదేశ్‌లో, 1960 సెప్టెంబరు మాసాంతవరకు సుమారు 5,07,200 ఎకరాలలో నువ్వుపంట వేసినట్లు అంచనా. నిరుడు ఇదే కాలములో సుమారు 5,36,200 ఎకరాలలోనూ, గడచిన ఐదు సంవత్సరాలలో సగటున 5,57,100 ఎకరాలలోను యీపైరు వేశారు. అంటే యీ యేడాది విస్తీర్ణం నిరుటి అంచనా విస్తీర్ణంకంటె 5 శాతం, గత ఐదేళ్ళ సగటు విస్తీర్ణంకంటే 9శాతం తక్కువ.

నువ్వుపంట విశాఖపట్నం, నెల్లూరు జిల్లాలలో నిరుడువేసినంత విస్తీర్ణంలోనే యీ యేడుకూడా వేయబడగా, హైద్రాబాదు, కడప జిల్లాలలో ఎక్కువ విస్తీర్ణంలోనూ, మిగతా జిల్లాలలో తక్కువ విస్తీర్ణంలోనూ వేశారు. శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, అనంతపురం జిల్లాలలోనూ, తెలంగాణా జిల్లాలన్నింటిలోను నువ్వులు ప్రధానముగా పండిస్తారు. రాష్ట్ర మొత్తంలో యీ పైరు క్రింద వున్న భూమి విస్తీర్ణంలో సుమారు నూటికి 97 వంతుల విస్తీర్ణం యీ జిల్లాలలోనిదే.

రాష్ట్రంలో యీ పైరు పరిస్థితి సాధారణంగా సంతృప్తికరంగా ఉన్నట్లు తెలుస్తున్నది. కర్నూలు. చిత్తూరు, తూర్పు గోదావరి, అనంతపురము, కృష్ణాజిల్లాలలో అనావృష్టి పరిస్థితుల వల్ల పైరుకు నష్టం కలిగినట్లు తెలుస్తున్నది.

బంగాళా దుంప పంట

ఆంధ్ర ప్రదేశ్‌లో 1959-60వ సంవత్సరంలో సుమారు1088ఎకరాల విస్తీర్ణంలో బంగాళాదుంప వేసినట్లు అంచనా. ఇది నిరుటి విస్తీర్ణం కంటే కొంచెం తక్కువ. నిరుడు 1084 ఎకరాలలో యీ పంటవేశారు. గడచిన అయిదు సంవత్సరాల సగటు విస్తీర్ణం 1046 ఎకరాలు, దీనికంటే ఈఏడాది విస్తీర్ణం సూటికి 4 వంతులు ఎక్కువ. ఆంధ్రప్రాంతంలో బంగాళా దుంప ఎక్కువగా పండించరు.

ఈ సంవత్సరం యీ పంటవేసిన విస్తీర్ణం నిజామాబాదు, మెదకు,మహబూబు నగరం జిల్లాలో క్రిందటేడు కంటే పెరగ్గా హైద్రాబాదు జిల్లాలో తగ్గింది, ఆంధ్ర ప్రాంతంలో వరంగల్; కరీంనగరం జిల్లాలలో మాత్రం నిరుడు వేసినంత విస్తీర్ణంలోనే వేశారు. హైద్రాబాదు,మెదక్ జిల్లాలలో ఇది ముఖ్య పంట. రాష్ట్రం మొత్తంలో యీ పంట క్రింద వున్నభూమి విస్తీర్ణంలో సుమారు నూటికి 30 వంతుల విస్తీర్ణం ఈజిల్లాలలోనిదే.

ఈ సంవత్సరం ఉత్పత్తి 1595 టన్నులకు అంచనా వేశారు, నిరుటి ఉత్పత్తి 1733 టన్నులు. గతఅయిదు సంవత్సరాల సగటు ఉత్పత్తి 1661. అంటే యీఏడాది ఉత్పత్తి అంచనా నిరుటి ఉత్పత్తికంటే 8 శాతం, గత అయిదేండ్ల సగటు ఉత్పత్తి కంటే 1 శాతం తక్కువన్నమాట.

జంతువుల గుండెను పునరుద్ధరించవచ్చును

కుక్కలపై 250 ఆపరేషన్లు

మాస్కో, డిసెం 10

ఉన్నతజంతువుల అవయవాలన్నిటి పనితనే గుండెను కూడా పునరుజ్జీవింపజేయవచ్చునని మాస్కోలోపునరుజ్జీవన సమస్యలగురించి జరిగినసభలో ప్రొఫెసర్ నికొలైసినిత్సిన్ తెలియజేశారు.

నికొలై సినిత్సిన్ ప్రఖ్యాత సోవియట్ శరీర శాస్త్రజ్ఞుడు. ఆయన కుక్కలపై 250 ఆపరేషన్‌లు చేసి ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. ఆయన తన ప్రయోగాలను వివిధ మార్గాలలో జరిపారు. ఆయన కుక్కల గుండె కండరాలలో, కోశాలలో చిన్న చిన్న భాగాలను కోసి తీసివేసి, వాటి స్థానంలో జంతువుల చర్మపు తునకలను' మాంసాన్ని అతికారు, కొన్ని సందర్భాలలో గుడ్డను కూడా అతికారు. ఈ తునకలు,ధాతువులు పెరగడానికి ఒక విధమయిన ఫ్రేములాగ వుపయోగపడ్డాయి. అంతేకాకుండా గుండెలో చెడిపోయిన భాగాన్ని కత్తిరించి తీసివేసి, దానికి అదే గుండెలోంచి కొన్ని మాంసపు పొరలను తీసి అతికారు. ఈ విధంగా ఆయన అనేక ప్రయోగాలు చేశారు.

ఇటువంటి ఆపరేషన్‌లు జరిగిన చాలా కుక్కలు ఏడాదికి పైగా జీవించాయి. కొన్నిటికి సంతానం కూడా కలిగింది.

ఒకప్పుడు ఒక గ్రామీణ శస్త్ర వైద్యుడుగా వుండిన ప్రొఫెసర్ సినిత్సిన్ యిప్పుడు ఓల్గా తీరానగల గోర్కీ వైద్యవిద్యాలయంలో ఔషధ శాస్త్రశాఖాధిపతిగా వున్నారు. ముమ్ముందు యీ పరిశోధనా ఫలితాలను కొన్ని గుండె జబ్బులకూ, గ్రంథులకు వుపయోగించవచ్చునని ఆయన విశ్వసిస్తున్నారు.

ఈ శాస్త్రవేత్త శీతల ఉష్ణ, రక్తజంతువులలో ఒకదాని గుండెనుతీసి యింకొకదానికి అతకడంతో తన ప్రయోగాలు ప్రారంభించారు. 20 ఏండ్ల క్రితం ఒక కప్పగుండెను యింకొక కప్పకు అతకడంలో కృతకృత్యుడైనవాడు ప్రపంచంలో ఏకయనొక్కడే. ఈ విధంగా ఆపరేషన్ జరిగాక ఆ కప్పలు ఒక ఏడాదిన్నర కాలం మామూలుగానే బతకాయి. (టాస్)

205,000 ప్రసూతి మంచాలు

సోవియట్ దేశంలో శిశువుజన్మించగానే ఆ వార్తప్రాంతీయశిశుసంక్షేమ కేంద్రానికి తెలియజేయ బడుతుంది. తల్లీ శిశువూ ప్రసూతి కేంద్రం నుండి ఇంటికి వెళ్ళగానే ఒక శిశురోగవైద్య నిపుణుడూ, ఒక నర్సూ వెళ్ళి వారిని చూస్తారు. బాలలను వ్యాధుల నుండి రక్షించడానికీ, వారిని శారీరకంగా మానసికంగా ఆరోగ్య వంతులుగా పెంచడంలో తల్లిదండ్రులకు తోడ్పడడానికీ అన్నట్లు, క్లినిక్కులు. బాల ఆహార కేంద్రాలు,శిశుపోషణాలయాలు, శిశుపాఠశాలలు, ఆరోగ్య సదనాలు, బాలసంఘ వేసవి శిబిరాలు మొదలగు అనేక సంస్థలున్నాయి.

ఈనాడు సోవియటు నగరాలలోనూ, గ్రామాలలోనూ 205000 ప్రసూతి మంచాలున్నాయి; దాదాపు 236000 ప్రసూతి వైద్యులు, మంత్రసానులూవున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య యూనివర్సిటీ సైన్స్‌కాలేజీ వారేర్పాటు చేసే సైన్స్ ప్రదర్శనకు డిసెంబరు 15 న ప్రారంభోత్సవం జరుపుతారు. ఈ ప్రదర్శనం డిసెంబరు 17 వరకూ ఉంటుంది. ప్రవేశ రుసుం 25 నయాపైసలు.

గద్వాలలో గీతా జయంత్యుత్సవాలు

భక్తిషట్కాన్ని గురించి శ్రీ శిష్టా సుబ్బారావు ప్రసంగం

(మా.వి) గద్వాల, డిసెం 11

గద్వాల నగరంలో జరిగిన గీతా జయంత్యుత్సవాల్లో శ్రీ శిష్టా సుబ్బారావు, "భక్తిషట్కము"ను గురించి రెండవదినమున (30-11-60 నాడు) ఉపన్యసించారు. స్థానిక గద్వాల సంస్థానపండితులు శ్రీమాన్ అనంతరాఘవాచార్యులుఅధ్యక్షత వహించారు.(మొదటిదినంకార్యక్రమాన్నియిదివరలోనే ప్రకటించి ఉన్నాం- సం॥)

శ్రీ ఆచార్యులవారు అధ్యక్షప్రసంగంలో గీతలలో శృంగార రసం వుండదు. జాడ్యానికి కషాయం వంటిది వేదాంతము. రోగవిముక్తికి పునరారోగ్య స్వస్థతలకూ ఔషధ కషాయముల మాదిరే వేదాంతమూ అవసరము. తొలుత వెగటుగా వున్ననూ రోగవిముక్తి కలుగుతుంది. వినవలె నన్న కోరికకూడ లేక యేదో నలుగురుకు చూపుడాకారంగా వేదాంతం విన్నా నిష్ఫలమే. అట్టి శకులయిన వారికి చెప్పవద్దని గీతాకారుడే చెప్పినాడు" అన్నారు.

శ్రీ శిష్టా సుబ్బారావు భక్తిషట్కమును గురించి చెబుతూ, ఇలా ప్రసంగించారు. "గులాబి పుష్పానికి పేరుపెట్ట నవసరంలేదు. దానిస్వాదు పరిమళములే తెలుపగలవు. ఆసక్తి అనునది కర్తృత్వ భోక్తృత్వమని రెండు విధములు కర్మసర్వమువంటిది; దానియందువిషమనే దోషమున్నది. ఆ దోషమే కర్తృత్వ భోక్తృత్వమనే కోరలు. ఈ కోరలూడ తెరుచకాలన్నదే కర్మయోగములోని రహస్యము. గీతల్లో ఏడవ అధ్యాయం పరమేశ్వర తత్వాన్ని గురించి చెబుతుంది. అందులో పరమేశ్వర తత్వానుభూతి తెలుపబడింది. వ్యక్తావ్యక్త రసానుభూతి అనునదే విద్యానుభూతి. పరా ప్రకృతి అనేది పురుషుడు. అపరాప్రకృతి అనేది మాయ. ఇది యెనిమిది విధములు. స్త్రీ పురుష సంయోగంతో సృష్టి కార్యం జరుగుతుంది. పురుషుడు బీజప్రదుడు. అతడే జగత్పితత. మాయను దాటడం కష్టం కావున నన్నాశ్రయించితే సులభ మన్నాడు భగవానుడు. ఆర్త- అర్థార్థ, జిజ్ఞాసి- జ్ఞాని అని భక్తి నాలుగు విధములు. భగవంతుడు సర్వవ్యాపి. అయినా కమపించడు. ఎందుకు కనిపించడో గీతల్లో చెప్పబడినది. మనసు రాగద్వేష మయము.చంచలము.మనసుకు స్థిరత్వ మేర్పడితే భగవద్దర్శనం కలుతుంది. నిష్కామంగా ఆ రాధిస్తే లభ్యం కాగలదు. శాస్త్ర వాసనలు సనికిరావు. ఆచరణకావాలి. భగవంతుని మనఃపూర్వకంగా తెలుసుకోవాలి. నిర్దోష మయమయినది జీవన్ముక్తి లక్షణం. అదే పరబ్రహ్మ. అనన్యమయిన మనసుతో శరీరము వదలుతే నన్నే చేరుతారు అన్నాడు శ్రీకృష్ణుడు. కోర్కెలతో పోతే ఆ కోర్కెలస్థాయిని పట్టి మళ్ళీ జన్మ కలుగుతుంది. మరణావస్థలో స్మృతి వుండదు. అందుకే ఆ ఘడియ రాకముందే ఆధ్యాత్మిక చింతన చేయాలి. యోగులకు ధూమ్రయానం, అర్చరాధియానం నిర్దేశింపబడినవి. ధూమ్రయానం వల చంద్రమండలం వరకే పుదిర్జన్మ. అర్చరాధియా నంవలన సూర్యమండలం వరకేగి ప్రళయానంతరం భగవంతునిలో చేరిపోతారు. కాని జ్ఞాని నేరుగా భగవంతున్నే చేరగలడు. అంటే. భగవంతుడే జ్ఞాని, జ్ఞానియే భగవంతుడు.

భగవంతుడంటే విశ్వంభరుడు. అతడే ప్రాణికేది కావాలో దాన్ని తప్పక సమకూరుస్తాడు.నిర్గుణ సగుణ లిద్దరూ అతన్ని చేరుతారు. పరమాత్మార్పణ బుద్ధివుండాలి. అంటే. భక్తి అంటే సేమించడం లేక ఆరాధించుట. భజించుట. భగవంతునిప్రేమించడమే భక్తి అంటేప్రేమించడం అంటేఅనురాగం కలిగియుండడం. రాగం అంటే మమకారం. వ్యక్తులపట్ల రాగం సంకుచితము. దీనియందు కష్టనిష్ఠురాలు ఉన్నవి. సుఖదుఃఖ ద్వంద్వంలో పడవేస్తుంది. ఈశ్వర ప్రేమ విశాలము. సమమైనది. అతన్ని ప్రేమించడము నేర్చుకోవాలి. అపుడే అతని తత్వం అలవడుతుంది. అనుభూతి కలుగుతుంది. మనస్సు రజోగుణ స్వరూపము. దానిలోనే రాగము. మానవ స్వభావమే ప్రేమ. సహజ పద్ధతినే ఈశ్వరసేవ చేయాలి. మనలో అహంకారాభిమానాలున్నవి. అవి వుండేదాక యేమీచేయలేము. ప్రపంచంలో గాఢమయినది భార్యాభర్తల ప్రేమ అరుమాసాల సహవాసం వలన అలా చేకూరుతుంది. దర్శనం, స్పర్శనం, సంభాషణం, సేవనం ఇవేముఖ్యము. ప్రత్యక్షముంగా లేనపుడు భావన వలన జరుగుతుంది. భగవంతుని అలాగే ఆరాధించాలి.

మన అభిత్వము. భగవంతుని మహిమ తెలుసుకోడం అవసరము. ఇవి తెలిస్తే ఏకాంత ఏకాగ్రా భక్తి కలుగుతుంది. అప్పుడు నీవే నేను అన్న భావన కలుగుతుంది. ఆది లో భక్తి సకామమయినా వదలకుండా ఆరాధిస్తుంటే క్రమంగా నిష్కామమవుతుంది. కర్మ, అకర్మ, వికర్మ అని మూడు విధాలు గాగీతలు చెవుతున్నవి.విద్యుక్తధర్మమే కర్మ.చేసికూడచేయనట్లుండడంఅకర్మ. చేయరానివిచేయడం వికర్మ.అకర్మలో కర్తృత్వ భోక్తృత్వాలులేవు. కావున నిష్ఠతో ఆరాధన కొనసాగిస్తుంటే భగవదైక్యత తప్పక చేకూరగలదు".

కరీంనగరంలో వెండి తీగె నగిషీ పనితనం

కరీంనగరంలో ఉన్న వెండి తీగ నగిషీ పనిజేయు కళాకారుల పనితనమును గురించి తెలియ జేయడానికి ముందువారి పుట్టుపూర్వోత్తరాలను తెలుపుట సమంజసము. సుమారు రెండు శతాబ్దాలకు పూర్వం వెండి తీగ నగిషీ పనిజేయు విశ్వబ్రాహ్మణ కళాకారులు ఎలగందుల అను గ్రామములో నివసించేవారు. ఈ ఎలగందులయే వెలిగందుల నారయగారగు ప్రసిద్ధ తెలంగాణా కవి నివసించిన వెలగందుల యన్న సంగతి సాహితీ చరిత్రకారులకు విదితమే! ఎలగందుల కరీంనగరమునకు ఐదుమైళ్ల సమీపంలో ఉంది. ఇది పూర్వం అనగా నలుబది సంవత్సరాల క్రితం కరీంనగర జిల్లాకు ముఖ్యపట్టణంగాకూడ రాణించింది. రాను రాను వెలిగందుల, ఎలగందల్‌గా మారడంతోపాటు తన చారిత్రక మహత్తును కోలుపోయింది. అందువల్లనే కాబోలు మన వెండి నగిషీ పని కళాకారులుకూడ ఆ గ్రామాన్ని విడిచి మానాకొండూర్ గ్రామానికి తరలిపోయారు. మానాకొండూర్ గ్రామంలో మన కళాకారులకు కొంత అక్కడి దేశాయిగారి పోషణ, ఆదరణ కూడ లభించాయి. అయినా అట్టి ఆలంబన అట్టే కాలం రాణించలేదు. కరీంనగరపు పట్టణం కరీంనగర జిల్లాకు ముఖ్య పట్టణం కావడంతోనే యీ విశ్వబ్రాహ్మణ కళాకారులు కరీంనగరం తరలివచ్చి స్థిరనివాసం ఏర్పరచుకొన్నారు.

వంశపారంపర్యంగా సంక్రమించిన వీరిపనితనంలో నాణ్యత, అందం, చందం ఉన్నది. అందుకే శతాబ్దాలు గడచినా వీరి పనితనపు విణ్ణాసం మొక్కవోకుండా నిలిచిఉంటూ అధునాతన పోకడలను, అభిరుచులను జీర్ణంచేసుకుని నాగరికుల మన్ననలకు, ఆదరణకు పాత్రమవుతూ ఉన్నది. కాలానికి వీరికళానైపుణ్యం కట్టుబడిపోకుండా ఉండడానికిగాను ప్రభుత్వం విళ్ళకు చేయూత నియ్య సంకల్పించి. కరీంనగరంలో స్థిరనివాసం ఏర్పరుచుకున్న విశ్వబ్రాహ్మణులను, విశ్వకర్మలను కూడగట్టి ముప్పయిఅయిదు సంవత్సరాల క్రితం వెండినగిషీ సహకార చేతిపనుల సంఘం రూపొందినది. ఇవి రెండు సంఘాలుగాఉండిపని చేస్తున్నవి . ఒకటి వెండినగిషీ పని సంఘం, రెండవది ఆభరణ విషయక సంఘం. మొదటి సంఘంలో మొట్ట మొదట 19గురుసభ్యులు రెండవదానిలో 14 గురుసభ్యులు చేరి సహకార సంఘాలు ఏర్పరచుకున్నారు.

యీ రెండు సహకార సంఘాలవుద్దేశాలు, ఆశయాలు స్థూలంగా ఒకటే కాబట్టి ఇవి రెండు సంఘాలు 1953 సంవత్సరంలో ఒకే సహకార సంఘంగా ఏర్పడి మొత్తం 80 సభ్యులతో సభ్యత్వ సంఘాన్ని రూపొందించుకున్నారు. విశ్వబ్రాహ్మలంతా ఒకే పట్టణంలో ఉన్నా లేదా పరిసర ప్రాంతాలలో ఉంటున్నా ఒకరి ఆచూకీ మరొకరికి పూర్వం తెలిసిరాక ఒకరిపనితనంవల్ల మరొకరులాభపడేవారు కాదు. కాని 1953 అనంతరం కేంద్ర రాష్ట్రప్రభుత్వాలసమష్టి కృషివల్ల వీరి సంఘాలు యీనాడు లాభదాయకమగు దృష్టితో పనిచేస్తున్నవి.

రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల చల్లని చూపు ఉన్నా, కేంద్ర ప్రభుత్వ ఆలంబన ఆసారంగా యీ వెండినగిషీ పని కళాకారులకు లభిస్తున్నా ఆశించిన గమ్యానికి సరిలయిన దృక్పథంతో చేరజాలక పోతున్నారంటే వీరి నైజ ప్రవర్తనలో ఎక్కడో ఒకచోట తొట్రుపాటు ఉందని భావించక తప్పదు. ఈ కళాకారులు సృష్టించిన వస్తుసముదాయం యీనాడు రాష్ట్రపతి భవన రాజముఖలలోనేగాక దేశపు నలుమూలలాఉండి కరీంనగరపు కీర్తి చంద్రికలను ఇనుమడింప జేస్తున్నదంటే అత్యుక్తి కాదేమో? కరీంనగరపు వెండిబంగారు నగిషీపని సహకార సంఘం తన లోటుపాట్లను గమనించి ప్రభుత్వం ఇస్తున్న చేయూతను, "చేతిఊత"గానే స్వీకరిస్తూ అనూచానంగా, వంశ పారంపర్యంగా వస్తున్న నైపుణ్యాన్నీ, కళాసౌకుమార్యాన్నీ కాపాడుకోవడంలో వెనుకంజ వేయరని ఆశించడానికి వీలులేక పోలేదు.

ఇంతవరకు ప్రభుత్వం యీ సహకార సంఘానికి రూ. 20,000 అప్

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

మంగళవారం డిసెంబర్ 13

ఉ: 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 విజయవాడవలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ఆర్.జి.హోనావర్: దిల్రుబా, 8-45 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము యజమాని నాటిక, వింతలు-విశేషాలు. సి సి గీ తి, 1-00 ఆర్.జి. హోనావర్: దిల్రుబా, 1-15 కన్యాలాల్: ఘజల్, 1-30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు, 1-50 తె-వా, 2-00 కన్యాలాల్: ఘజల్, 2-10 ఉ-వా, 2-20 పాఠశాలలకు (ఉర్దూ), 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 ఉన్నత పాఠశాలలకు, 4-15 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కన్నడ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 మరాఠీ శ్రోతలకు, 7-30 సాహిత్యనందిని స్వీయకవిత: అరిపిరాలవిశ్వం, కథానిక: ఐ. సరస్వతీ దేవి, 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 7-50 ప్రసంగము (ఉర్దూ) 8-00 శ్రోతలు కోరిన పాటలు, 8-30 ఆర్.జి. హోనావర్: దిల్రుబా. 8-45 లక్ష్మీశంకర్: తుమ్రీ, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 చీకటి కోణాలు నాటిక రచన: త్రిపురనేని గోపీచంద్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హాయిదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86 (9720 కిలోసై)

మ: 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-10 వయొలిన్: నిలయవిద్వాంసుడు, 2-20 ఎ.ఎం. మాణిక్య శర్మ: వీణ, 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైద్రాబాద్ ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

60.12 మీ (4991 కిలోసై)

సా: 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము గ్రామస్థుల రేడియో గోష్ఠి: ప్రత్యుత్తర వేదిక, వండ్లతోటలు: మామిడి. మనకు పనికివచ్చే మామిడి రకాలు, సంభాషణ, మామిడి తెగుళ్ళనివారణ రూపకము, నిర్ణయ నివేదిక, జానపద గేయాలు, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము విశేషాలేమిటి? చేయంగల విన్నపాలు, 7-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 రాగ లక్షణం, 8-00 హైద్రాబాద్ ఎ వలె, 9-15 ఎ. ఎం. మాణిక్య శర్మ: వీణ, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-3 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు, 6-40 భక్తిగీతాలు; 7-00 తె-వా, 7-15 చీరాల వెంకటేశ్వర్లు, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే), 1-00 పేరంటం స్త్రీల కార్యక్రమము, "ప్రశ్నావళి" ఆహూతులయిన ప్రేక్షకుల సమక్షంలో- పాల్గొనువారు: విజినింగ్ క్లబ్ మెంబర్లు, 1-30 లలిత సంగీతం, 1-50 తె.వా. 2-00 ప్రసార సమాప్తి.

3-30 ఎన్.కె. దొరైకణ్ణు: నాదస్వరం, 3-45 పాఠశాలలకు (హైద్రాబాదు నుండి రిలే). 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సాహిత్యనందిని (హైద్రాబాద్ నుండి రిలే), 7-45 బొమ్మరిల్లుపాటలు, 8-00 చీరాల వెంకటేశ్వర్లు, 8-30 కల్పలత-9-00 ఆం.వా, 9-15 పునశ్చరణ-సంగీత శిక్షణలో చెప్పిన కీర్తనలు, 9-30 హైదరాబాద్ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

చెట్టుతో బస్సు ఢీకొని డ్రయివరు మృతి, 10 మందికి గాయాలు

జబల్పూరు, డిసెం 11

జబల్పూరు-మండ్లరోడ్ పై యిక్కడికి 26 మైళ్లదూరాన ఒక ప్రయాణికుల బస్సు రోడ్డుప్రక్క చెట్టుతో ఢీకొన్నందున డ్రయివర్ వెంటనే చనిపోయాడు. మరో పదిమంది ప్రయాణీకులు గాయపడ్డారు.

ప్రకటన

సమస్త జనులకు మరియు మొత్తం వ్యాపారులు జిల్లా వరంగలు - కరీమ్‌నగరం - నల్లగొండకు తెలియజేయడం ఏమనగా మా ఫరమ్ "ఇంజన్ మార్క్ బీడీ ఫ్యాక్టరీ, గుల్‌బర్గ" యొక్క బ్రాంచ్ వరంగల్ బ్రాంచీలతో ఏమాత్రం సంబంధం లేదు. ఈ రోజున సదర్ వ్రాయబడిన అబ్దుల్ నబీ సా॥ ఈ ఫరమ్ మొఖ్తార్ నామా ది. 25 నవంబరు 1960 నుండి విడుదల చేయనయినది. కావున ఎవరయినను మహ్మద్ అబ్దుల్ నబీ సా॥ వ॥ మహ్మద్ మౌలానా సా॥ తో ఫరమ్ "ఇంజన్‌మార్క్ బీడి లేక బీడి బ్రాంచీల నిమిత్తం ఏలాంటి వ్యాపార సంబంధం చేయకూడదని మనవిచేసినఎడల వారే బాధ్యులు కాగలరు. ఇట్లు,

సయ్యద్ అమదుపాషా ఖాద్రి

ప్రొప్రైటర్: ఇంజన్ మార్క్ బీడి ఫ్యాక్టరీ గుల్‌బర్గ బ్రాంచ్ వరంగలు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,

టెండరు ప్రకటన

పబ్లిక్ వర్క్స్ శాఖలో నమోదు కాబడిన కంట్రాక్టర్ల వద్ద నుండియు మరియు ప్రసిద్ధిచెందిన సంస్థల నుంచి సీలువేయబడిన టెండర్లను ఈ దిగువ నుదహరించబడిన పనులకు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని వివరము	కంట్రాక్టు మొత్తం వుజ్జాయింపు	ప్రథమ ధరావతు సొమ్ము	కంట్రాక్టు విధము
1.	హైద్రాబాదు నగరములో ఉస్మానియా జెనరల్ వైద్యశాల వద్ద కల నర్సుల వసతిగృహము మరియు శిక్షణాలయము బ్లాక్లు 1 మరియు 2 పై రెండవ అంతస్థు నిర్మించుటకు.	రూ. 2,52,000/-	రూ. 6,300/-	పీసువర్కు కె.2

గమనిక

(1) టెండర్లను తేది 5-1-1961 న సాయంకాలము 3-30 గంటలవరకు తీసుకొనబడును. మరియు అదే రోజు సాయంకాలం 4.00 గంటలకు ఈ దిగువ సంతకంచేసిన అధికారిచే విప్పబడును.

(2) టెండరు పత్రములను షెడ్యూలురేట్లు, స్పెసిఫికేషనులతోసహా కార్యాలయము పనిచేయు సమయములందు తేది 20-12-1960 నుంచి 30-12-1960 వరకు టెండరు పత్రములయొక్క ధర రూ. 16-32 న.పై. చెల్లించినచో అమ్మబడును.

(3) ఒప్పందం పత్రముపై సంతకముచేసిన తేది నుండి 12 నెలలలోగా పనినంతా పూర్తిచేయవలెను. (ఒప్పందం పత్రముపై సంతకముచేసిన తేదిని మార్కెటు తీసుకున్న తేదీగా పరిగణింప బడును)

(4) ఆదాయపుపన్నును పూర్తిగాకట్టినట్లు పథకములను అందజేయగల కంట్రాక్టర్లకు మాత్రమే టెండర్లను పై పనికి పంప నర్హత కలదు.

(5) పై పనిని ఎం. డి. ఎస్. ఎస్. పద్ధతిని అనుసరించి నిర్వహించవలెను.

సం॥ టి. వీర్నాధరాయి,

సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. హెడ్‌క్వార్టర్సు సర్కిల్, రెడ్‌హిల్స్, హైద్రాబాద్.

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీస్

వికారాబాద్ పర్లీ సెక్షనులో 162/10-11 మైలు వద్ద 6/-40, స్పాన్స్ రిమోని బ్రిడ్జికి రిటర్న్ మరియు రక్షణ పనులకు వర్కింగ్ గోడల ఏర్పాటు చేయుటకు ఈ కార్యాలయపు టెండరు నోటీసు నెం. ఎస్. సి/డబ్ల్యుడబ్ల్యు/82 డబ్ల్యు/30 తేది 28-11-1960 లో పేర్కొనబడిన సీలు టెండర్ల ఆఖరి తేది 29-11-1960 మధ్యాహ్నం 13-0 గం॥ 15-12-1960 మధ్యాహ్నం 13-0 గం॥ పొడిగించనయినది. టెండరు ఫారములు 14.12-1960 మధ్యాహ్నం 12-0 గంటలవరకు యివ్వబడును. కంట్రాక్టు భాగపు పని యొక్క అంచనా విలువ రు. 54,000/- కోరబడిన డిపాజిట్ పయికము రు. 1,400/-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - (టెండర్ నోటీస్)

ఈ దిగువ నుదహరించిన పోచంపాడు ప్రాజెక్టు కుడివైపు, ఆర్మూరు తాలూకా, నిజామాబాదు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ పనుల కొరకు రిజిష్టర్ చేయబడిన కంట్రాక్టర్లనుండి సీలు టెండర్లు తీసుకొనబడును.

క్రమ సంఖ్య	పని పేరు	కంట్రాక్టు అంచనా	ధరావత్తు డబ్బు ప్రొజెక్టు చాలాను రూపములో	పని పూర్తిచేయు కాల పరిమితి	టెండరు ప్రథమ విలువ సేల్సుటాక్సుతో సహితము (తిరిగి ఇవ్వబడనిది)	టెండర్లు తీసుకొనే చివరి తేది గం॥ 3-30 పగలు
1.	"ఇంటేజు పైపు", ఆర్. సి. సి. వృత్తాకారముగల 48 అడుగుల ఎత్తు, 32 అడుగుల అంతర్ వ్యాసము మరియు 50,000 గ్యాలనుల పరిమాణముగల సర్‌విస్ రిజర్వాయర్‌కు అవసరమైన ఫిక్చర్స్ మరియు వడబోసి శుభ్రపరచిన నీటి సరఫరా మేన్ పంపుగొట్టములతోసహా నిర్మించుట.	రూ. 82,500/-	రూ. 2070/-	ఆరు మాసములు	10/20	5 జనవరి 1961 సంవత్సరము
2.	"ర్యాపిడ్ గ్రావిటీ" ఫిల్టరేషన్ యొక్క మెకానికల్ విభాగములు సరఫరా డెలివరీ మరియు స్థాపించుట రోజుకు 3.3 లక్షల గ్యాలనుల నీటిని శుభ్రపరచుటకు అవసరమగు ఆలండోసింగ్ పరికరములు ఇతర ముఖ్య విభాగములు మరియు సివిల్ పనులతో సహా.	రూ. 1,40,000/-	రూ. 3500/-	ఆరు మాసములు	15/30	5 జనవరి 1961 సంవత్సరము
3.	"ఇన్‌టేక్ వెల్", పంపు హౌజు, శుభ్రపరచబడిన నీటి సర్వీసు రిజర్వాయర్, ఇన్‌పిల్ట్రేషన్ గ్యాలరీ నిర్మించుట శుభ్రపరచని నీటి సరఫరా మేనుపంపు గొట్టములు మరియు ఇతర అవసరమగు పరికరములతో సహా.	రూ. 80,200/-	రూ. 2000/-	ఆరు మాసములు	10/20	5 జనవరి 1961 సంవత్సరము
4.	పోచంపాడుప్రాజెక్టు డ్యాం మరియు క్యాంపునకు మంచి నీటిని సరఫరా పథకము మేరకు నీటి పంపక వ్యవస్థకై అవసరమగు సి ఐ. 8" వ్యాసమునుండి 16" వ్యాసముగల పంపు గొట్టముల సరఫరా వేయుట మరియు నిర్మించుట.	రూ. 2,74,992/-	రూ. 6880/-	ఆరు మాసములు	27/40	5 జనవరి 1961 సంవత్సరము

1. టెండర్ K2 పద్ధతిన వుండును.
2. ధరావత్ డబ్బు మామూలి సబ్ హెడ్డు క్రింద, ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ కన్‌స్ట్రక్షన్ డివిజన్ నెంబర్ 2 పోచంపాడు ప్రాజెక్టు హద్‌బందీలోవున్న ప్రభుత్వపు ట్రెజరీ, సబ్ ట్రెజరీ లేక స్టేట్ బ్యాంక్ లో డిపాజిట్ చేయవలయును.
3. టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్, పి డబ్ల్యు డి. గోదావరి వ్యాలీ సర్కిల్ కాళానయఖమర్, ఆజంజాహిరోడ్ కాచిగూడ, హైద్రాబాద్ ఆం. ప్ర. గారిచే ఆయా పనులకు యెదురుగా చూపబడిన తేదీలలో తీసుకొనబడును. అదేరోజు పగలు 3-30 గం॥ లకు టెండర్లు తెరవబడును. టెండరుదార్లచే నియమితులగు ప్రతినిధులు టెండర్లు తీయబడినప్పుడు హాజరు వుండవచ్చును.
4. టెండరు ప్రతుల కొరకు సూపరింటెండింగ్ ఇంజనీర్, గోదావరి వ్యాలీ సర్కిల్‌గార్కి దరఖాస్తు పెట్టినచో తేదీ 30 డిసెంబర్ 1960 నుంచి 4 జనవరి 1961 వరకు ఆఫీసు వేళలలో పొందవచ్చును. అట్టి దరఖాస్తులు 26 డిసెంబర్ 1960 వరకు మాత్రమే స్వీకరించబడును.
5. ఇన్‌కంటాక్సు పూర్తిగ చెల్లించి, బేబాకి సర్టిఫికేటు పొందినవారు మాత్రమే టెండర్లు దాఖలుచేయుటకు అర్హులు.

సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి.,

గోదావరి వ్యాలీ సర్కిల్, హైద్రాబాద్-ఆం. ప్ర.

కడుపులో 32 పౌన్లు బరువున్న కంతి!

జబల్‌పూర్, డిసెం 11

స్థానిక ప్రభుత్వాసుపత్రిలో నిన్న ఒక స్త్రీకి జరిగిన ఆపరేషనులో పొట్ట కోయబడి అందుండి ఒక కంతి వెలికి తీయబడింది. ఆ కంతి బరువు 32 పౌన్లు. ఆ కంతిని మెడికల్ కాలేజి మ్యూజియమ్‌కు పంపారు.

ఆ స్త్రీ వయస్సు 62 సంవత్సరాలు. ఆపరేషన్ ముందు ఆమె బరువు 110 పౌన్లు. ఆమె కోలుకొంటున్నది.

25 వ జాతీయ బ్యాడ్‌మింటన్ (షటిల్) పోటీలు

త్రివేండ్రమ్, డిసెం 11

ఇచట జరుగుచున్న 25వ జాతీయ బ్యాడ్‌మింటన్ (షటిల్) బాలికల సింగిల్స్ పోటీలో పూనాకు చెందిన కుమారి శోభమూర్తి జైపూర్ కప్పును గెల్చుకున్నది.

ఫైనల్ పోటీలో తీరకగా ఆడుచు ఉత్తరప్రదేశ్‌కు చెందిన కుమారి ఎ. సుబేదార్ అను ప్రత్యర్థిని సరాసరి పోటీలో 11/5, 12/10 గోల్స్‌తో ఆమె ఓటించింది.

బుర్హ్వాన్ ఛాలెంజికప్పును మిక్స్‌డ్ డబుల్స్‌లో సి. డి డ్యూరాస్, శ్రీమతి ప్రేమ్‌ప్రభాకర్ జట్టు (బొంబాయి) షేక్, కుమారి ఎం. కేల్కర్ (బొంబాయి) జట్టును 15/11, 17/14 గోల్స్‌తో ఓడించి గెల్చుకుంది.

వ్యభిచార నిరోధ చట్టంకింద స్త్రీల అరెస్టులు

సికింద్రాబాద్, డిసెం 11

పోలీసులు నిన్న సికింద్రాబాద్‌లోని ఒక ప్రఖ్యాత హోటల్ పై దాడిచేసి వ్యభిచార నిరోధచట్టం క్రింద ఒకస్త్రీని అరెస్టుచేశారు. అదే నేరంపై సికింద్రాబాద్ గార్డెన్స్ వద్ద మరో స్త్రీని అరెస్టు చేశారు.

నగరంలోని వివిధ ప్రాంతాలలో సంఘ విద్రోహక చర్యలకు పూనుకొన్న 40 మందిని అరెస్టు చేశారు.

వెలమ విద్యార్థి హాస్టల్

హైద్రాబాద్, డిసెం 11

హైద్రాబాద్ నగరములో వెలమ విద్యార్థి వసతి భవనాన్ని నిర్మించాలని సంకల్పించ బడింది. ఈ విషయమును చర్చించుటకు ఆదివారం సాయింత్రం 3 గంటలకు హైదర్‌గూడాలోని శ్రీ వెంకటముత్యంరావు నివాస గృహం "హైజియా" లో సమావేశం జరిగింది.

మొరాకో రాజుకు ఉస్మానియా డాక్టరేట్ డిగ్రీ

హైద్రాబాద్, డిసెం 11

1961 జనవరి 17న జరిగే ప్రత్యేక స్నాతకోత్సవంలో మొరాకో రాజు సిదీమహ్మద్‌కు గౌరవ డాక్టరేట్ డిగ్రీని వ్వాలని ఉస్మానియా విశ్వవిద్యాలయ సిండికేట్ నిర్ణయించినది.

హెడ్మాస్టర్ శ్రీ రాఘవరావు ఆత్మహత్యా ప్రయత్నముపై విచారణ

హైద్రాబాద్, డిసెం 11

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోపాధ్యాయ యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ కె రామచంద్రారెడ్డి, ప్రస్తుత ప్రధాన కార్యదర్శి శ్రీనివాసయ్య, యూనియన్ వరంగల్ జిల్లా పరిషత్ శాఖ కన్వీనర్ శ్రీ టి. వి. సుబ్బారావులు మహబూబాబాద్‌కు వెళ్ళారు. మహబూబాబాద్ బహుళార్థ సాధకోన్నత పాఠశాల హెడ్మాస్టర్ శ్రీ ఎ. రాఘవరావు ఆత్మహత్యా ప్రయత్నోదంతంపై వీరు విచారణ జరుపుతారు.

కొంకణ ప్రాంతంలో రాష్ట్రపతి పర్యటన

మదుర్, డిసెం 10

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ యీ ఉదయం కులాబా జిల్లా పర్యటనకై ఇక్కడికి వచ్చారు. ఆయన రెండు దినాలు పర్యటిస్తారు. మహారాష్ట్రలోని కొంకణ ప్రాంతంలో రాష్ట్రపతి పర్యటించడం ఇదే ప్రథమము.

హాయిద్రాబాదుజిల్లా సంగీత నాటక గోష్ఠి

హైద్రాబాదు, డిసెం 11

హైద్రాబాదుజిల్లా సంగీత, నాటక గోష్ఠి 1961 జనవరి 4, 5 వ తేదిల్లో ఇబ్రహీంపట్నములో జరుగుతుంది. ఈ సందర్భంగా జిల్లా సంగీత, నాటక పోటీల సంఘం ఒకటి ఏర్పాటు చేయబడింది. దీనికి కలెక్టరు అధ్యక్షుడుగా వ్యవహరిస్తారు. మరోపడుగురు సభ్యులుగా వుంటారు.

ప్రాంతీయ ఎన్నిక కార్యక్రమము 1960 డిసెంబరు 12 వ తేదీ సాయంత్రం 6 గంటలకు అల్వాల్‌లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మొదలవుతుంది. క్రిందటి సంవత్సరము ఈ పాఠశాలకు మొదటి బహుమతి లభించింది.

నగర వార్తలు

సమాచార కేంద్రం పఠనాలయం

హైద్రాబాదులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార, పౌర సంబంధములశాఖ సమాచార కేంద్రము పఠనాలయము భవనానికి మరమ్మతులు పూర్తయాయి. డిసెంబరు 12 వ తేదీ సోమవారమునుండి పఠనాలయము తెరవబడుతుంది. బుధవారాలు తప్ప అన్ని రోజులలోనూ ఉదయము 9 గంటలనుంచి రాత్రి 8గంటలవరకు యీ కేంద్రము తెరచి ఉంచబడుతుంది. అందరువచ్చి వార్తాపత్రికలు, సంచికలు చదువుకోవచ్చు.

గీర్వాణ వాణీ సామ్రాజ్యస్థాపన

మొన్న సాయంకాలము లింగంపల్లి ఉత్తరాది మఠంలో వి టి.వి.రామానుజస్వామి అధ్యక్షతను "గీర్వాణవాణీ సామ్రాజ్య" అను పేర సంస్కృత విద్యాబోధనము, వృత్తివిద్యలు, నైతిక ప్రవర్తన మొదలగు వానిని ప్రజలలో ప్రచారము చేయుటకై ప్రారంభింపబడినది. దీనికి శ్రీరామానుజస్వామి అధ్యక్షులుగా శ్రీ నల్లూరు నరసింహాచార్యులు ప్రధాన కార్యదర్శిగా శ్రీ శ్రీకాశీ గీర్వాణ సరస్వతీ మహారాజ ప్రచారకులుగా ఎన్నుకొనబడిరి కార్యవర్గము నేర్పాటు చేయుటకు అధ్యక్షులకు అధికార మివ్వనైనది.

గీర్వాణ వాణీ సామ్రాజ్యము ద్వారా జ్యోతిషం - సమగ్రం, ఆయుర్వేదం, గాంధర్వవేదం, చిత్రలేఖనం-శిల్పకళా - మూర్తి నిర్మాణం వాస్తు విద్యా - గృహ - మందిరాది విషయములు బోధింతురు.

దుకాణాల చట్టంలో మినహాయింపులు

1947 మద్రాసు దుకాణాలు, వ్యాపార సంస్థలచట్టంకింద వచ్చేసంక్రాంతి పండుగసందర్భంలో ఆంధ్రప్రాంతంలో మాత్రం 3-1-1961నుంచి 15-1-1961 (రెండు తేదీలూ కలుపుకొని) వరకు 15 రోజులపాటు 7(1), 9(1) 10, 11 (1), 11 (2), 13 (1), 14 (1), 15 16 (1) సెక్షన్‌లను లేబరు కమీషనర్ మినహాయించారు. అయితే 1. ఉద్యోగులు సెలవురోజులలో పనిచేసినందుకు సెలరోజులలోగా వాటికిబదులు సెలవు వాడుకో నివ్వాలి 2. చట్టం 31 వ సెక్షన్ ప్రకారం మామూలు పైము దాటిన తర్వాతకూడా పనిచేసినందుకు అదనముగా భత్యాలు ముట్టజెప్పాలి

వర్తకులకు జరిమానాలు

హైద్రాబాదు దుకాణాలు, వ్యాపార సంస్థల చట్టం ఉల్లంఘించినందుకు పారిశ్రామిక న్యాయస్థానం అధ్యక్షుడు దిగువ వర్తకులకు జరిమానాలు విధించారు.

మహ్మద్ ఖాజా ఖాజాబేకరీ, నాంపల్లి రు.5 ఛత్రతుజ్, బట్టల వ్యాపారి, ఖైరతాబాద్ 5, చందా కిష్టయ్య, కిరాణా పాపు, దోమలగూడ 5, ముకుందలాల్, ముకుంద వస్త్రాలు, దివాన్ దేవిడి 5, అహ్మద్ పాషా, గని రెస్టారెంట్, దబీర్‌పుర వెలుపల 5, షఫీ అహ్మద్, గడియారాల దుకాణం, పత్తర్‌గట్టి 5 అబ్దుల్ హమీద్, ముంతాజ్ షు మార్టు, పత్తర్‌గట్టి 5, మహ్మద్ ఇస్మాయిల్, సామాబూట్ హౌస్, పత్తర్‌గట్టి 5, ఇహసాన్ నియాస్, న్యూ కరాచీ క్లాత్ షాప్, పత్తర్‌గట్టి 5, మహ్మద్ అలీ, స్టేషనరీ షాపు, పత్తర్‌గట్టి 5, రామకిషన్ భగవాన్‌దాస్, బట్టల దుకాణం, మదీనబజార్ 5. బజరంగలాల్ బిహారీలాల్, కిరాణాదుకాణం, బేగంబజారు 5 మహ్మద్ సలాం, బేగంబజార్ 5 షేక్‌మహబూబ్ జనరల్ మర్చంట్, బేగంబజార్ 5. ఎస్. కె. రాజయ్య, పాతవార్తాపత్రికల దుకాణం, బేగంబజార్ 5, నూర్‌మహ్మద్, బేగంబజారు 5, టి విశ్వనాథం, కిరాణా పాపు బేగంబజారు 5, రేవన్‌మల్ మోహన్‌లాల్ దేవదా, కిరాణా పాపుబేగంబజారు 5, రామగోపాల్ సత్యనారాయణ, జనరల్ మర్చంట్, బేగంబజారు 5, చగన్‌లాల్ రామచందర్ దేవదా, కిరాణా పాపు బేగంబజార్ 5, పూర్ణచంద్ గణేశ్‌లాల్ లక్ష్మీనారాయణ కమిషన్ ఏజంట్, బేగంబజార్ 5.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - విద్యాశాఖ

ప్రకటన 1.

బాలికా పాఠశాలల ఇన్‌స్పెక్ట్రెస్ కార్యాలయం, సికింద్రాబాదు.

"వయోజన స్త్రీల ప్రత్యేక పాఠశాల: వరంగల్"లో మిడిల్ స్కూలింగ్ (IIవ జట్టు) పొందుటకై పై కార్యాలయానికి 20-12-60 తేదీకి ముందు అందేటట్లు దరఖాస్తులు కోరబడుతున్నాయి. అభ్యర్థినులను ఎన్నుకోవటంలో దిగువ షరతుల పరిశీలించబడుతవి:

1. అభ్యర్థినుల 1-1-1 1 నాటికి 18 యేండ్లు గడిచి, 35 యేండ్ల వయసు మించకూడదు.
2. ఇప్పటి V వ తరగతికి సమానమయిన పాత IV వ (తెలంగాణా) తరగతిలో ఉత్తీర్ణులై పుండాలి పాత V, VI, VII వ తరగతులలోనూ, కొత్త VI, VII, VIII తరగతులలోనూ తప్పిన వారు కూడా అర్హులే.
3. హైదరాబాదు, కరీంనగరం, ఖమ్మం, మహబూబ్‌నగరం, నల్గొండ; వరంగల్లు జిల్లాల నుంచి ముల్కీ సర్టిఫికెట్లు, వున్న తెలంగాణా వాసులు మాత్రమే దరఖాస్తులు పెట్టుకోవటం మంచిది.
4. కోర్సు గడువు మూడేండ్లు. (1961 జనవరి నుంచి 1963 డిసెంబరు వరకు) శిక్షణలో కృతకృత్యులయ్యాక విద్యాశాఖలో కనీసం ఐదేండ్లు తప్పని సరిగా పని చేస్తామని హామీ వ్రాసి ఇవ్వవలసి వుంటుంది.
5. సెలవుల్లో తప్ప, హాస్టల్లో వుండక తప్పదు.
6. శిక్షణాకాలంలో నెలకు రు. 30 చొప్పున స్టయిఫండ్ ఇస్తారు.
7. ఒప్పందానికి భంగమయ్యేటట్లు, లేక పాఠశాల నుంచి బహిష్కరించటం తటస్థిస్తే స్టయిఫండ్ రూపంలో ఇచ్చిన మొత్తము వాపసు చేయాలి.
8. వున్న 40 భాషీలకుగాను తెలుగు బోధనా భాషగల వారికి 25, ఉర్దూవారికి 15 కేటాయించబడినవి.
9. దరఖాస్తులు పంపిన వారు వారి విద్య, వయస్సు, ఆరోగ్యం, ముల్కి, నడవడిక మొదలైన వివరాలు తెలియ జేసే అసలు సర్టిఫికెట్లను 27-12-60 న జరిగే ఇంటర్వ్యూకి తీసుకుని మరి రావాలి ఇంటర్వ్యూ ప్రభుత్వవయోజన స్త్రీలప్రత్యేకపాఠశాల, వరంగల్ లో (లష్కార్ బజారులో వున్న ప్రభుత్వ బాలికల మాధ్యమిక పాఠశాల ఆవరణలో) జరుగుతుంది. ఈ విషయం విడిగా మరల తెలియ పర్చటం వుండదు. పైన చెప్పిన షరతులను పూర్తిగా సంతృప్తిపరచగలమన్న ధీమా వుండి, గడువులో పంపిన దరఖాస్తుదార్లు మాత్రమే ఇంటర్వ్యూకి హాజరవటం మంచిది. ఇంటర్వ్యూకి రానుపోను ఇతర ఖర్చులు ఎవరికి వారే భరించాలి. కోర్సుకు ఎన్నుకుంటే 1-1-1961 నుంచి పాఠశాలలో ప్రవేశించవలసివుంది.
10. దరఖాస్తులు (కవరుపైన "ప్రత్యేక పాఠశాల" అని వ్రాయాలి) అన్ని సర్టిఫికెట్ల నకలు కాపీలను పొందుపరుస్తూ, బాలికా పాఠశాల ఇన్‌స్పెక్ట్రెస్ కార్యాలయం, సికింద్రాబాదుకు 20-12-60 నాటికి జేరాలి. ఆ తర్వాత వచ్చిన దరఖాస్తులు లేక పై వివరాలు అసంపూర్తిగా తెల్పినవి ఆమోదించబడవు.

సికింద్రాబాదు,
8-12-60

కమల రాపోల్
బాలికల పాఠశాలల ఇన్‌స్పెక్ట్రెస్



బిన్నీవారి హానావా సూటులో ఎంత అందంగా ఉన్నాడతను! అది పెళ్లికని కుట్టించినా ఏళ్లతరబడి మన్నుతుంది

WE STOCK IMPORTED MILL SILK
QUALITY FABRICS
THE BUCKINGHAM & CARNATIC CO LTD MADRAS
THE BANGALORE WOOLLEN COTTON & SILK MILLS CO LTD BANGALORE
BINNY & CO. MADRAS LTD

బిన్నీవారి హానావా వేసుకుంటే ఒక విశిష్టత అబ్బుతుంది. అది కంటికి నదరుగా ఉంటుంది. దృఢంగా ఉండి చాలాకాలం మన్నుతుంది. బట్ట నలగకుండా ఉండడంకోసం ఏళ్లతరబడి బిన్నీవారు చేసి సాధించిన ప్రయోగాల ఫలితంగా ఇది మడతలు పడకుండా వుంటుంది. ఎన్నిసార్లు ఉతికినా చెక్కు చెదరకుండా వుంటుంది. ఎన్నాళ్లయినా వీటుగా కనిపిస్తుంది.

బిన్నీవారి హానావా చీర అన్నివిధాలా తగిన సూటింగు

గుర్తుంచుకోండి. మీకు కావలసిన బిన్నీ వస్త్రాలన్నీ అనుమతిపొంది ఈ బోర్డును ప్రదర్శించే బిన్నీ వ్యాపారస్తులవద్ద కంట్రోలు రేటుకు కొనవచ్చు.

ది బకింగ్‌హామ్ & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్

మేనేజింగ్ ఏజంట్లు: బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్

WT-BC-HN 1218

చిట్ టెండర్ నోటీసు

లక్నావూరు ప్రాజెక్టు హైద్రాబాదుజిల్లా, టెండరు అంతిమ తేది 4-1-1961వరకు పొడిగించనైనది. టెండరు డాక్యుమెంట్లు దిగువ సంతకము చేసిన వారి కార్యాలయమునుండి 26-12-60 నుండి 2-1-1961 లోగ పొందగలరు.

ఇతర వివరములు ఇంతకు పూర్వము వెలువడిన టెండరు నోటీసు ప్రకారమే ఉంచబడినవి.

సూపరింటెండింగ్ ఇంజనీర్

పి. డబ్ల్యు. డి. మెదక్ సర్కిల్

అబిడ్‌రోడ్‌లోని మూసాబిల్డింగ్స్ నందు

18-12-1960 ఆదివారము జరుగు

గొప్పవేలం అమ్మకమును తప్పక దర్శించండి?

హైద్రాబాద్ నవాబుల ప్యాలెస్‌లనుండి సేకరించబడిన అపురూప వస్తువులు. క్యూరియోలు, పూర్వపు చైనా మార్బుల్స్ మరియు కంచు విగ్రహములు, ఇంగ్లీషుక్రాకరీ, గ్లాస్ వేర్, ఇ.పి. వేర్, చాందిలరీలు, బాస్కెట్లు, తివాచీలు, డ్యూరీలు, ఐరన్ సేఫ్స్, ఎలక్ట్రిక్ పంఖాలు, వివిధరకముల అంలకరణ వస్తువులు మరియు డ్రాయింగ్ డైనింగ్, బెడ్‌రూమ్, ఆఫీసు ఫర్నిచర్ గలదు.

డిసెంబర్ 16, 17 తేదీలు తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్

బ్రాంచి: మూసాబిల్డింగ్, అబిడ్‌రోడ్, ఫోన్ నెం. 4849

నేటి రాత్రి — నేటి రాత్రి

విఠల్ ప్రొడక్షన్స్ వారి:

కనకదుర్గ

పూజామహిమ

(తెలుగు)

తా: కాంతారావు, రాజనాల, ముక్కామల, సత్యనారాయణ, బాలకృష్ణ, కృష్ణకుమారి, మీనాకుమారి, అన్నపూర్ణ, ఆదోనిలక్ష్మి

కమల్ చాదర్‌ఘాట్

ఆటలు: 2-30, 6-00 మరియు 9-30 గం॥

రాహత్ చిత్ర లక్ష్మి

ముషీరాబాదు. నికింద్రాబాదు. వరంగల్.

ఆటలు: 6-00, 9-30 గం॥

మీ సీట్లను ముందుగా బుక్ చేసుకోండి!

గమనిక: ఈ చిత్రము కమల్ టాకీస్‌లో ప్రతిరోజు మ్యాటినీతో 15-12-60 వరకు చూపబడును!

(Nima) —పూర్ణా రిలీజ్.

నేటి రాత్రి — నేటి రాత్రి

పరువుకోసం ప్రాణాలర్పించిన వీరుడు దావూద్‌ఖాన్ యోధత్వం కనులార చూడండి.

కృష్ణా పిక్చర్సు

దేసింగురాజు

కథ

నటీనటులు: భానుమతి, పద్మిని, రాగిణి, ఎమ్.ఎస్. రాజం, కమలాలక్ష్మణ్.

దీపక్ మహల్ హైద్రాబాదు — **రాజేశ్వర్** సికింద్రాబాదు

ఆటల సమయాలు: 6-15 మరియు 9-30 గం॥

ఉన్నత తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

(Trupix) —శ్రీ ఫిలింస్ రిలీజ్.

నేటి రాత్రి — నేటి రాత్రి

ఎం. ఆర్. ఎం. ప్రొడక్షన్స్ వారి

మావూరిఅమ్మాయి

(తెలుగు)

తా: సావిత్రి, గణేష్, దేవిక.

లిబర్టీ హైద్రాబాద్

ప్రకాష్ మంగళ్‌హాట్, హైద్రాబాద్

అలంకార్ సికింద్రాబాద్

ఆటలు: 6-0, 9-30.

(Trupix) —కర్నాటక ఫిల్మ్స్ విడుదల.

నేటి రాత్రి — నేటి రాత్రి

దిలీప్‌కుమార్ మరియు మీనాకుమారి నటించిన మహత్తరచిత్రము!

రిపబ్లిక్ ఫిలిమ్స్ కార్పొరేషన్ సమర్పించు

కోహినూర్

తా: దిలీప్‌కుమార్, మీనాకుమారి, కుమ్‌కుమ్.

అశోక్ హైద్రాబాదు. & **జమ్‌ఖుద్** హైద్రాబాదు.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

అజంతా-సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

నైజాంలో భగవాన్‌దాస్ లక్ష్మీచంద్- సికింద్రాబాద్‌చే విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy MA. for the Golkonda Publication Limitd At the Golkonda Printing Prees Hyderabad

లేఖావళి

బడిపంతులుబ్రతుకు!

అయ్యా!

దేశనాయకులను, విజ్ఞాన వేత్తలను, వేదాంతులను, డాక్టర్లను, ఇంజనీర్లను యింకా అనేక మంది మేధాశీలురను తయారు చేయవలసిన ఎలిమెంటరీ స్కూలు ఉపాధ్యాయులు భరించలేని పనివల్ల చాలా చిక్కులు పడవలసి వస్తోంది.

దేశంలో జరిగే ప్రతిపనికిఉపాధ్యాయులను గవర్నమెంటువారువుపయోగిస్తున్నారు. వారు పిల్లలకు పాఠాలు చెప్పడమే కాకుండా జనవరి రిపబ్లిక్ దినోత్సవం జూలై పన మహోత్సవం ఆగష్టు స్వాతంత్ర్య దినోత్సవములలో పాల్గొనుట, ఓటర్లజాబితాలు, జనాభా లెక్కలు తయారు చేయుట, ఎలక్షను సందర్భములలో పోలింగు డ్యూటీలకు వెళ్ళుట, బేసిక్ ట్రైనింగు, రెడ్‌క్రాస్ ట్రైనింగు, స్కౌటింగు, పిల్లల పోషణ ట్రైనింగ్, ఆరోగ్య వారము జరుపుట, గ్రామప్రజలకుఆరోగ్యమును గురించి బోధించుట, దేశ నాయకుల జన్మ దినోత్సవములు చేయుట, పేరెన్నికగన్న పెద్దల మరణ దినములు జరుపుట వగైరా - వగైరా ఊపిరి తిరుగని భారమైన కార్యక్రమములో చాలీచాలని గొర్రె తోకవంటి నెల జీతములతో ఎలిమెంటరిస్కూలు ఉపాధ్యాయుని బ్రతుకు భారమై పోతూవుంది.

తక్కువ జీతాలతో తలకు మించిన యీ కార్యభారమువల్ల ఉపాధ్యాయులు పిల్లలకు సక్రమంగా చదువు చెప్పటకు వీలులేకుండా పోతూవుంది. కాబట్టి యీకార్యభారమునుండి ఉపాధ్యాయులను విముక్తులుగా చేయుటకు ఏదైనా ఒక మార్గము అలోచించవలసినదని విద్యాశాఖాధికారులను కోరుచున్నాను. ఇట్లు,

ఏలూరు — జి. కోటయ్య

8-12-60 — ప్రధాన కార్యదర్శి ఆంధ్రరాష్ట్ర జాతీయచేనేత కాంగ్రెస్.

34 సంవత్సరాలకు తిరిగి బ్రతికే లామా

భౌతికకాయం టిబెట్ శరణార్థులచే చేరవేత

అల్మోర్, డిసెం 10

"పశ్చిమ టిబెట్‌కు చెందిన దిగ్గి లామా అనునాతడు 29 సంవత్సరాల క్రితం చనిపోతూ తన అనుచరులతో మరల 34 సంవత్సరాలకు పునరుజ్జీవితుడనుకాగలనని చెప్పాడుట" ఈ విషయము టిబెట్ నుండి భారతదేశం వచ్చిన కాందిశీకులు ఒక ఇండియన్ ఆఫీసర్‌కు తెలియజేశారు.

గత ఆగస్టు మాసంలో భారత ప్రాంతమయిన పిథోర్‌ఘర్ జిల్లాకు వస్తూ లామా మృతదేహాన్ని తమ వెంట బెట్టుకొచ్చారు.

కాందిశీకుల ప్రతినిధి భారతాధికారితో మాట్లాడుతూ మృతుడు సమాధిలోనికి వెళ్ళినప్పటి అతని వయస్సు 84 సంవత్సరాలని తెలియజేశాడు.

లామా యొక్క అనుచరులు నలభై మంది అతని కళేబరాన్ని ఓషధులతో కాపాడుతున్నారు. కళేబరం ప్రక్క 24 గంటలూ దీపం వెలిగిస్తారనీ, మంత్రోచ్చారణ చేస్తారని ఆ ప్రతినిధి చెప్పారు.

పి. పి. సి. పరీక్షలు

ప్రీ ఇంజనీరింగ్, ప్రీ టెక్నాలజీ, ప్రీ మెడిసిన్, ప్రీ అగ్రికల్చర్, ప్రీ వెటర్నరీ సైన్సుకోర్సు పరీక్షలలో ఒకేఒక సబ్జెక్టులో మాత్రం తప్పి, మొత్తం మార్కులు కనీసం నూటికి 45 వంతులు పొందిన అభ్యర్థులను ఒకవేళ వారు ఇతరత్రా అర్హతలు కలిగి వున్నట్లయితే ఆయా వృత్తికోర్సుల్లో పై తరగతులలో చేర్చుకోవచ్చునని అయితే వారు పరీక్ష తప్పిన సబ్జెక్టులో ఉత్తీర్ణులయ్యే పర్యంతం పై తరగతి పరీక్షకు కూర్చునుటకు అనుమతించ కూడదని ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రకటించింది.

కేంద్ర మాజీ న్యాయ మంత్రి శ్రీ సి.సి. బిశ్వాస్ మృతి

హృద్రోగంవలన హఠాన్మరణం

కలకత్తా, డిసెం 10

మాజీ కేంద్ర న్యాయశాఖామంత్రి శ్రీ సి.సి. బిశ్వాస్ ఈవేళ తెల్లవారుజామున ఒంటిగంటకు హృద్రోగంవల్ల హఠాత్తుగా మరణించారు. ఆయన వయస్సు 72.

ఆయనకు భార్య మునుపే గతించినది; ఆరుగురు కుమార్తెలు ఉన్నారు.

శ్రీ బిశ్వాస్ గత ఆరుమాసాలుగా అనారోగ్య పీడితులై ఉన్నారు. ఆ వ్యాధివలన దాదాపు గ్రుడ్డితనంవచ్చినంతగా ఆయన దృక్శక్తి మారిపోయినది.

శ్రీ బిశ్వాస్ 1888లో జన్మించారు 1910 లో కలకత్తా హైకోర్టు అడ్వొకేట్‌గా చేరి 1937 లో న్యాయమూర్తి అయ్యారు. 1949 లో ఆయన కలకత్తా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులుగా కూడా ఉన్నారు. 1952-57 లో ఆయన కేంద్ర న్యాయ శాఖా మంత్రి పదవి నిర్వహించారు.

మధ్య రైల్వే ప్రకటన

1. మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ నందలి ధర్మాబాద్ రైల్వే స్టేషన్‌లో టీ స్టాల్ కంట్రాక్టు ను తీసుకొనుటకు కేటరింగ్‌లో పూర్వానుభవము గల వ్యక్తులనుండి అభ్యర్థి పత్రములు కోరబడుచున్నవి.
2. అభ్యర్థి పత్రములు యీ క్రింది సమాచారము కలిగియుండాలి.

ఎ. అభ్యర్థి పూర్తి పేరు, పోస్టల్ అడ్రస్.

బి. నివాస స్థలము.

సి. సర్టిఫికెట్లతో కూడిన కేటరింగు నందలి పూర్వానుభవ వివరములు.

డి. డి.ఎస్.పి. లేక జిల్లాకలెక్టర్ నుండి ఆర్థికస్థితి, నడవడి సర్టిఫికెట్.

ఇ. అభ్యర్థి మధ్య రైల్వేలో గాని ఇతర రైల్వేలో గాని ఏవిధమైన కంట్రాక్టు కలిగి యుండినా తప్పక ఆ వివరాలు తెలుపాలి.

ఎఫ్. అభ్యర్థి షెడ్యూల్డుకులము/తెగకు చెందినచో ఆ విషయాన్ని బలపరచు జిల్లా మెజిస్ట్రేట్ సర్టిఫికెట్.

3. ఎన్నుకోబడిన అభ్యర్థి అంగీకరించబడిన నమూనాలో తన స్వంతఖర్చుతో అధికారులు తగునని నిర్ణయించిన స్టాల్ ఫారంనందలి స్థలంలో స్టాల్‌ను నిర్మించుటకు రైల్వే అధికారులకు వ్రాతమూలకముగా ముందే అంగీకార పత్రమును సమర్పించాలి. మరియు యీ క్రింది డబ్బు అడ్వాన్సుగా చెల్లించాలి.

ఎ. సంవత్సరమునకు రు. 480 లైసెన్సుఫీజు. ఇది అమలు నందున్న నిబంధనల ప్రకారము అప్పుడప్పుడు రివైజ్ చేయబడవచ్చు.

బి. రు. 120 క్యాష్ సెక్యూరిటి డిపాజిట్. అంగీకృతి ప్రకారము నిబంధనలు, షరతులు కంట్రాక్టును విడచు సమయములో పూర్తి చేయబడినచో ఇదితిరుగఇవ్వబడును.

సి. 1000 గ్యాలన్లకు రు. 1 ప్రకారము నీటి ఛార్జీలు, సంవత్సరమునకు రైల్వే మీటర్ కిరాయ రు. 15.

డి. ఆచరణలోనున్న నియమాల ప్రకారం విద్యుత్ ఛార్జీలు.

సికింద్రాబాద్ డివిజనల్ సూపరింటెండెంట్ (వాణిజ్య) నుండి అన్ని పనిరోజులలో ఉదయము 11 నుండి సాయంత్రం 4 గంటలవరకు షరతులు, నిబంధనల వివరాలు తెలుసుకోవచ్చు.

కవరును సీల్‌చేసి పైన "ధర్మాబాద్ స్టేషన్ నందు టీ స్టాల్ కంట్రాక్టునకు" అని పెద్ద అక్షరాలలో వ్రాసి రిజిస్టర్ పోస్టులో అభ్యర్థిపత్రాలను 1960 డిసెంబర్ 27 వరకు చేరునట్లు మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజనల్ సూపరింటెండెంట్ (వాణిజ్య) నకు పంపవలెను. ఈ తేది తర్వాత ముట్టు పత్రాలు పరిశీలింపబడవు. అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతో యీ కార్యాలయంలో జరుగు యింటర్వ్యూలో పాల్గొనాలి. ఈ విషయంలో రైల్వేఅధికారులు యెట్టిఖర్చులూ భరించరు.

ఎన్నిక విషయంలో ఒత్తిడి చేయయత్నించిన అభ్యర్థిఅనరుడుగా పరిగణింపబడును.

అనుమతిచే

సికింద్రాబాద్

తే॥ 6-12-1960

రాకపోకలు

ప్రణాళికలమంత్రి, శ్రీ పి రంగారెడ్డి, డిసెంబరు 15న సాయంత్రము బైలుదేరి ఆత్మకూరు (నల్గొండజిల్లా) వెళ్ళి, పూర్వవిస్తరణ జిల్లాకు ప్రారంభోత్సవముచేసి, ఆ దేరోజు రాత్రి హైద్రాబాదుకు వస్తారు.

లఘుపరిశ్రమలు, ఎక్సైజుశాఖల మంత్రి, శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ డిసెంబరు 14న ఉదయము బైలుదేరి నల్లగొండజిల్లా రామన్నపేట తాలూకా చౌటుప్పల మీదుగా చినకొండూరు వెడతారు. అక్కడనుంచి ఫల్లంకి, సిరిపురం, రామన్నపేట, పొద్దుటూరు, వల్వర్తి, వల్మిడి, పంతంగి, తంగడపల్లి, దోమలమ్మ నగరం, మల్కాపురం పర్యటించి 15వ తేదీ సాయంత్రము రాజధాని చేరుకుంటారు.

ఆహార, వ్యవసాయ, కార్మికశాఖల మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి డిసెంబరు 17న మధ్యాహ్నము బైలుదేరి రామగుండంమీదుగా గోదావరిఖనిలోలరీ అతిథిగృహానికి వెడతారు. అక్కడనుంచి మంచిర్యాల, మందమర్రిలోని కళ్యాణిఖాణి కోలరీ, కళ్యాణిఖని కోలరీ, రెబ్బన, బెల్లంపల్లి, తాండూరుమీదుగా థాగో, రావిని గ్రామము పర్యటించి. 20వ తేదీ సాయంత్రము హైద్రాబాదుకు వస్తారు.

దేవాదాయ, ధర్మాదాయాలు, సమాచారశాఖలమంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి, డిసెంబర్ 18న రాత్రి బైలుదేరి ఒంగోలు వెడతారు. తిరిగి 20వ తేదీ ఉదయము రాజధాని చేరుకుంటారు.

యూనానికళాశాల సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలు

హైద్రాబాదు, డిసెం 11

1960 సెప్టెంబరులో హైద్రాబాదులోని ప్రభుత్వ యూనాని కళాశాల నిర్వహించిన సప్లిమెంటరీ పరీక్షలలో దిగువ పేర్కొన్నవారు ఉత్తీర్ణులైనట్లు ప్రకటించారు.

4 వ (తుది) సంవత్సరం:

హాజిఅబ్దుల్లా తాకిన్, ఇక్బాల్ బేగం, మహ్మదు సుల్తాన్ మొహిద్దీన్, ముర్షూరూహసన్, ఇక్బాల్ అహ్మదు, మహ్మదుఐనుద్దీన్, సయిదా గయూరు ఫతిమా, సర్వేరున్నీసా,

3 వ సంవత్సరం (2 వ ప్రొఫెషనల్):

సయిదాబేగమ్, మహ్మదు బషీరు హుస్సేన్.

2 వ సంవత్సరం (1 వ ప్రొఫెషనల్):

మీర్ ఇషాఖ్ అలీ, మీర్జా గులామ్ హుసేనిబేగ్, మీర్జా షబ్బీరుఅలీబేగ్, మహ్మద్ అహ్మదుద్దీన్, అజీమున్నీసా, బషీరున్నీసా, నూర్జహాన్ బేగం. సోఫియాబేగం, సిద్దిఖ్ బేగం.

హిందీ అధ్యాపకులకు విజ్ఞప్తి

వరంగల్లు, డిసెం 11

ఆంధ్రప్రదేశ్ హిందీ సాహిత్యకపరిషత్తు ప్రధానకార్యదర్శి శ్రీ డి. వి. సుబ్బారావు ఇలా వ్రాయుచున్నారు:

"హిందీప్రచారం, హిందీ అధ్యాపకులకు సంబంధించిన వివిధ సమస్యలపై ప్రభుత్వానికి ఒకమెమోరాండం సమర్పించడానికి పరిషత్తు నిర్ణయించింది. మెమోరాండం సమగ్రంగా తయారు చేయడానికి హిందీ అధ్యాపకులు వివిధసమస్యలపై తగు సూచనలు సలహాలు ఈ దిగువ చిరునామాకు పంపి సహకరించ ప్రార్థన. డి.వి.సుబ్బారావు ప్రధాన కార్యదర్శి, ఆంధ్ర ప్రదేశ్ హిందీ సాహిత్యక పరిషత్తు హనుమకొండ వరంగల్లు.

మాధ్వపూరులో హత్య

నిజామాబాద్, డిసెం 11

మాధ్వపూరు (నిజామాబాద్ తాలూకా) గ్రామములో శ్రీ హరిజన తలుపేవ పోశెట్టి తన స్వగృహములో చచ్చియుండెను. గ్రామపోలీస్ పటేలు నిజామాబాదు రూరల్ యస్. ఐ. శ్రీ నర్సింహారావుకు తెలియపరిచిరి. వెంటనే దర్యాప్తుచేసి శవమును నిజామబాదు స్థానిక ఆస్పత్రికి పంపిరి. శవమును పోస్టుమార్టము చేసిరి. కాని యింతమట్టుకు హత్య విషయములో తగు ఆధారములు దొరకలేదు.

... ...

ఆంధ్రప్రదేశ్ సోస్యల్ వెల్‌ఫేరు డైరెక్టరు నిజామాబాదులో పర్యటించియుండిరి. డైరెక్టరుగారు స్థానిక సంజీవయ్య హరిజన హాస్టల్, హరిజన కాలనీ మరియు జిల్లా షెల్టరును సందర్శించియుండిరి. స్థానిక హరిజన నాయకులు శ్రీ బి. యన్. వీరయ్య, శ్రీ రాజలింగం పురపాలక సంఘ ఖుల్లు హరిజనుల కష్టముల గురించి మెమొరాండం సమర్పించి వివరములు తెల్పిరి.

ఖానాపూరు గ్రామములో రాత్రి ఒక ఇంటిలో దొంగపడియుండెను. వెంటనే ఇంటివాండ్లు మేలుకొని, పట్టుకొని నిజామాబాదు రూరలో పోలీస్‌స్టేషన్‌కు అప్పగించిరి. పోలీస్‌వారు దర్యాప్తు చేసిరి. చాలాన్‌చేసి కోర్టుకు పంపిరి. జడ్జిగారు మూడునెలల కఠినశిక్ష విధించియుండిరి. దొంగ పేరు శ్రీ కందిరాములు.

(మా. వి.)

గ్రామాల్లో ప్రభుత్వ భూముల పరిరక్షణ

ఏర్పడుతున్న అరాచక పరిస్థితులపై ఒక వివరణ

పెద్దమందడి, డిసెం 11

నేలకొండపల్లి మండల కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ అయిలరాజు పట్టాభి రామారావు ఇలా వ్రాస్తున్నారు:

"గ్రామాలలో ప్రభుత్వ భూములు నానా విధములుగా వుండి వున్నవి. ముఖ్యముగా తెలంగాణములో బంచరాయి, భారిజుఖాతా, గెట్టినెంబరు, పోరంబోకు, షికంతాలాబు యిత్యాది పలువిధములుగా వున్నవి. హైదరాబాదు సంస్థానములో పోలీసు చర్య అనంతరము' ప్రజాప్రభుత్వ మేర్పడిన తరువాత బీదప్రజానీకానికి, ముఖ్యముగా వెనుకబడిన జాతులకు, హరిజనులకు బంజరు భూములు, పోరంబోకు, భారిజుఖాతా, బంచరాయి భూములు పట్టాలకు యిచ్చెదమని ప్రకటించియుండిరి. అందు నిమిత్తమై ఫిర్కాలవారీగా అనధికార లావునీ కమిటీలను ప్రభుత్వము యేర్పరిచి, యేయే గ్రామాలలో ప్రభుత్వభూములున్నవో, ఎవరు సాగుచేయుచున్నారో, వారికి పట్టాలు యివ్వవచ్చునో లేదో కమిటీ అభిప్రాయములు తెలుసుకొనిరి. ప్రభుత్వము కమిటీ వారి అభిప్రాయమును తీసుకొని, బీదప్రజానీకానికి భూములు పట్టాలకు యివ్వబడెను. తదనంతరము ఇంకొక ప్రకటన ద్వారా 1952 సం॥ పూర్వము నుంచి ఎవరైతే భూములుసాగుచేయుచున్నారో, బంచరాయి అయిన యెడల 10 శాతముకు ఎక్కువగా వున్నచోట పట్టా మంజూరు(గ్రాంటు) చేసెదమని తెలిపిరి. దీనిద్వారాకొంత మంది బీదహరిజనులకు పట్టామంజూరు చేయబడెను.

గత సంవత్సరము ప్రభుత్వ భూములు అక్రమ సాగుచేయకుండా నిరోధించుటకై మద్రాసు ల్యాండు యిన్విజిషన్ యాక్టు ప్రవేశపెట్టిరి. కాని ఆచరణలో మాత్రము యింత వరకు ఎట్టి చర్యను తీసుకొనబడలేదు. గత రెండు సంవత్సరముల నుంచి ప్రభుత్వభూములు అక్రమసాగుచేయు వారికి జమాబందిలో పెనాల్టీ విధించుట లేదు. అందువలన గ్రామాలలో నివసించే ప్రజలు ప్రభుత్వ భూములు ఎటువంటివి అయినను విచక్షణలేకుండా సాగుచేయుచుండిరి.

యీ సంవత్సరము రాజకీయబాధితులకు భూములు యిచ్చెదమని బీదప్రజలకు భారిజుఖాతా, పోరంబోకు యిత్యాది భూములు పట్టా మంజూరు చేసెదమని తెలుపుతూ, నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద చేర్చబడిన గ్రామాలలో మాత్రము. యెటువంటి ప్రభుత్వభూమి అయినను రాజకీయ బాధితులకుగాని, బీదప్రజానీకానికిగాని పట్టాలకు ఇచ్చుటకు అభ్యంతరము తెలిపిరి. యీ ప్రకటన వెలువడిన వెంటనే గ్రామాలలో రాజకీయ దుమారము లేచెను. రాజకీయ బాధితులకు భూములు యిచ్చెదమని ప్రభుత్వ ప్రకటన వెలువడిన వెంటనే ప్రతిపక్ష రాజకీయ పార్టీలు యీ అదునుచూచుకొని, గ్రామాలలో ప్రజలను ప్రభుత్వ భూములు ఆక్రమించుకొనుటకు పురికొల్పిరి. గ్రామాలలో నివసించే ఆ మాయక ప్రజానీకము ప్రభుత్వ భూములు తమకే దక్కుతవనే భావనతో చెరువులలో దట్టు భూములు, బంచరాయి భూములు పశువులు నిలబడే ఆస్కారము లేకుండా ఆక్రమించుకొనిరి. ముఖ్యముగా గ్రామాలలోఉండే చెరువులోతట్టు భూములు ప్రభుత్వ పరమైయున్నవి. లోతట్టు భూమి (షికం సర్కారి) ని ప్రజలు సాగుచేయుచుండిరి. దీనివలన ఆయకట్టు క్రిందఉన్న రైతులు ఇబ్బందిపడవలసి ఉంటుంది. చెరువులో ఉండు నీరును, చెరువులోతట్టు సాగుకు వినియోగపరచుట వలన అధిక వర్షముల వలన లోదట్టు పైరుమునిగినయెడలనో పైరు తెలుటకు అలుగులుపొడిచి, తూములు తీసి నీరును వృథాగా పోనిచ్చుటవల్ల ఆయకట్టు రైతులు వరి పైరు పూర్తిగా పండకుండా ఆర్థికంగా చాలా నష్టపడుచున్నారు. ఆయకట్టు క్రిందవున్న రైతులకు, లోదట్టు అక్రమ సాగుచేయు ప్రజానీకానికి సంఘర్షణలు పెట్టుకొనుచూ దెబ్బలాటకు గూడా సిద్ధపడుచున్నారు. అక్రమ సాగుచేయు ప్రజానీకాన్ని స్థానికంగా వుండే గ్రామాధికారులుగాని, రెవిన్యూ యిన్స్‌పెక్టరులుగాని నిరోధించజాలకుండిరి.

శ్రీ ఎ. రామమూర్తికి పీడ్కోలు

శ్రీ యాడారం రామమూర్తి ఉన్నతవిద్యకై అమెరికా వెళ్ళుచున్న సందర్భంలో ఆంధ్రప్రదేశ్ చాత్రాదవైష్ణవ కేంద్రసంఘంతరపున పీడ్కోలు సమావేశం బూర్గుమహదేవు హాలులో జరుపబడినది. సంఘాధ్యక్షులు ఉపన్యసిస్తూ శ్రీరామమూర్తి ఉన్నత విద్యానంతరం తనవిజ్ఞానాన్ని భారతావని అభివృద్ధికై వినియోగించ గలరని ఆశించారు. శ్రీరామమూర్తి ధన్యవాదా లర్పించారు.

శ్రీ పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రికి సన్మానము

బందరు, డిసెం 11

శ్రీ భారతీ సమితి ఆధ్వర్యమున ఈనెల 4వ తేదీ సాయంత్రము బందరు పురమందిరంలో ఆంధ్రకేసరి పత్రికా సంపాదకులు శ్రీ పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రికి భారతీసమితి తరపున సన్మానం జరిగింది. సన్మానసభకు శ్రీ కొడాలి ఆంజనేయులు అధ్యక్షత వహించారు.

భారతీసమితి కార్యదర్శి శ్రీ కోగంటి దుర్గా మల్లికార్జునరావు సన్మానపత్రమును ఖద్దరు శాలువాను సమర్పించి శాస్త్రిగారిని సన్మానించారు. శ్రీ శ్రీరాం వీరబ్రహ్మకవి శాలువాను శ్రీ నాయుడు నాగేశ్వరరావు కిల్లివీడిపాపుల సంఘము తరపున నూతన వస్త్రములను శ్రీ అవుల కోటేశ్వరరావు నాట్యకళావని తరపున సన్మానపత్రమును సమర్పించారు.

శ్రీయుతులు శ్రీరాం వీరబ్రహ్మకవి, చిత్రపు హనుమంతరావు, చిట్టా రామకృష్ణారావు పి. వి యల్. నరసింహారావు ప్రశంసా పద్యాలు చదివారు.

20 వ సంయుక్త వారము

వి. వి. వి. యన్. యమ్. వారి

భక్తి విజయమార్క

శాయ్ టాకీస్- బొల్లారం

రీగల్ హైదరాబాద్.

నేడు 2 ఆటలు: 6-0, 9-30.

మరియు హైహింద్- సూర్యాపేట్ ప్రేమ్- నల్గొండ.

— అమర్ పిక్చర్స్ విడుదల.

నేటిరాత్రి — నేటిరాత్రి

జోహార్ ఫిల్మ్సు:

బేవఖూఫ్

కిషోర్‌కుమార్, మాలాసిన్హా, ప్రాణ్, ఐ. ఎస్. జోహార్.

సుభాష్ ముషీరాబాద్.

ఆటలు: 6-30, 9-30 గం॥

శ్రీ సినీకార్పొరేషన్ విడుదల.

Trupix.

4 వ సంయుక్త వారము!

మంజీరాఫిల్మ్స్ (ప్రైవేట్ లిమిటెడ్) సమర్పించు

* చివరకు మిగిలేది * తెలుగు

సావిత్రి, కాంతారావు, బాలయ్య, రేలంగి, రమణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి

సాగర్ హైద్రాబాద్. — **మనోహర్** సికింద్రాబాద్ — **రామా** వరంగల్.

ఆటలు: 6-00 మరియు 9-30.

పొచ్చుతరగతులకు అడ్వాన్సుబుకింగ్ గలదు.

(Trupix) —విజయ విడుదల.

3 వ సంయుక్త వారము

మురళీ మూవిటోన్స్:

చాంద్ మేరె ఆజా

తా॥ భారత్‌భూషణ్, నందా, నళినీఛోంకర్, లలితాపవార్, వీణ, సప్రు, జీవన్, మారుతి.

ప్రభాత్- హైద్రాబాదు

ఆటలు: 6-30, 9-30.

(Nima) —అజంతా చిత్రా విడుదల.

16-12-60 నుండి విడుదల

గగుర్పాటు కలిగించు నృత్యము, గ్రాంథ్యమైన పాటలతో వినోదమునిచ్చు ఉత్తమ చిత్రము.

అంజలి పిక్చర్స్

* ఋణానుబంధం *

(గేవాకలర్ నృత్యములు) (తెలుగు)

తా: అంజలి, నాగేశ్వరరావు, రేలంగి, గిరిజ, గుమ్మడి, సూర్యకాంతం.

దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య. — నిర్మాణము అండ్ సంగీతం: ఆదినారాయణరావు.

కమల్ హైద్రాబాదు — **ప్యారడైజ్** సికింద్రాబాదు — **మార్కండేయ** వరంగల్

మరియు **మోహన్**- నిజామాబాదు.

(Trupix) ఈస్టు ఇండియా విడుదల